

బంగారం ధరలు మరింత ప్రియం 2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు. -ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 23- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 27 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

## గాజుల రామారంలో హైడ్రా
# కూల్చివేతలపై కేటీఆర్ ఫైర్!



- సోమవారం జూబ్లీహిల్స్ నియోజక వర్గ కార్యకర్తలతో కేటీఆర్ సమావేశం
- నిన్న గాజుల రామారం? రేపు బోరబండ పైకి? బుల్డోజర్లు.
- పేదల ఇళ్లను అదివారమే దేనికి కూల్చేస్తున్నారని ఆగ్రహం?
- సెలవుదినాల్లో కూల్చివేతలు చేయవద్దని హైకోర్టు స్పష్టం.
- దొంగను దొంగ లెక్క చూడక మరెలా చూస్తారు?
- మోదీ జీఎస్టీ తగ్గించి పండగ చేస్కో అంటున్నడు
- ప్రభుత్వంపై కేటీఆర్ గరంగరం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

నిరు పేదల ఇళ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఎందుకు కూల్చివేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హైకోర్టు సెలవుదినాల్లో కూల్చివేతలు చేయవద్దని స్పష్టంగా చెప్పిందని గుర్తుచేశారు. అయినప్పటికీ గాజులరామారంలో కోర్టు సెలవు రోజు చూసుకొని మరీ పేదల ఇళ్లను కూల్చివేశారని ఫైర్ అయ్యారు. గాజులరామారంలోఇళ్లు కూల్చివేశారని రేపు జూబ్లీహిల్స్‌లోని బోరబండ బస్తీకి కూడా రేవంత్ రెడ్డి హైడ్రాతో వస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే, మన ఇళ్లు కూలగొట్టమని కాంగ్రెస్ బూల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త సర్దార్ ఇంటిని కూల్చివేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ కూలగొట్టిన ఆ ఇంటిని మళ్లీ కట్టించి ఇచ్చే బాధ్యత తనది అంటూ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సినిమా అయిపోయిందని

మిగతా 2వ పేజీలో..



## గ్రామాల నుండి 70 - 85 శాతం
# నగరాలకు తరలిపోతున్న యువత

- స్టేట్ ఆఫ్ రూరల్ యూత్ ఎంప్లారుమెంట్ సర్వే రిపోర్టు
- 3 సంస్థలకుచెందిన నిపుణులు వేలాది మంది యువతతో సర్వే
- ప్రస్తుతం చేస్తున్న పనులను వదిలి వెళ్లాలని కోరుకుంటున్నట్లు వెల్లడి
- వ్యవసాయం తమ భవిష్యత్‌కు గ్యారంటీ కాదని యువత భావన?
- గ్రామాలకు దూరమయ్యేయువత పట్ల ఆందోళనలేని పాలకులు?
- నిర్లక్ష్యంలో నీరోచక్రవర్తులు,మాటల్లో ఉత్తమకుమారుని వారసులు?
- వ్యవసాయం,పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వని ప్రభుత్వాలు?
- గ్రామీణ కష్టాల నుండి కనీస విముక్తి పొందడానికి వలస?
- ప్రపంచబ్యాంకు అభివృద్ధి లెక్కల ప్రకారం సర్వే వివరాలు వెల్లడి

చెన్నూరి అన్వేషి (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

గ్రామాల్లో నివసిస్తున్న యువతలో 70 నుండి 85 శాతం మంది ప్రస్తుతం చేస్తున్న పనుల నుండి దూరం కావాలని కోరుకుంటున్నట్లు స్టేట్ ఆఫ్ రూరల్ యూత్ ఎంప్లారుమెంట్ రిపోర్టు 2024 తెలిపింది.దేశంలోని 21 రాష్ట్రాల్లో మూడు సంస్థలకు చెందిన నిపుణులు వేలాది యువతను సర్వేచేసి వారి అభిప్రాయాల ఆధారంగా ఈ రిపోర్టును ప్రకటించారు. వ్యవసాయం తమ భవిష్యత్ గ్యారంటీ కాదని గ్రామీణ యువత భావిస్తున్నది. వ్యవసాయం, గ్రామీణ స్వయం ఉపాధి రంగాల్లో పని చేయడానికి దేశ యువత సుముఖంగా లేరు. పట్టణాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు లేదా చిన్న వ్యాపారాలు చేసుకోవాలని యువకుల్లో 90 శాతం, యువతుల్లో 50 శాతం మంది భావిస్తున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో గ్రామాల నుండి వెళ్లిపోవడానికి లేదా వ్యవసాయం నుండి దూరం కావడానికి యువత ఎందుకు సిద్ధపడుతున్నారనే ఆందోళన మన పాలకులకు లేదు. వారి భవిష్యత్కు గ్రామంలో



గ్యారంటీ ఇవ్వడానికి మన పాలకులకు శ్రద్ధలేదు.అలా ఉండి వుంటే ఈ సర్వేను తీవ్రంగా పరిగణించి, పరిష్కార చర్యలు వెంటనే చేపట్టి వుండేవారు.కానీ మన పాలకులు నిర్లక్ష్యంలో నీరోచక్రవర్తికి, మాటల్లో ఉత్తమ కుమారునికి వారసులు. ప్రపంచబ్యాంకు అభివృద్ధి

మిగతా 2వ పేజీలో..



## స్వదేశీ ఉత్పత్తులను వాడండి

- దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం
- ప్రజలకు మోదీ బహిరంగ లేఖ
- జీఎస్టీ సవరణలు 'బచత్ ఉత్సవ్'గా ప్రధానమంత్రి అభివర్ణన
- తగ్గిన జీఎస్టీ రేట్లతో పేదలు, మధ్యతరగతికి గొప్ప ఉపశమనం కలిగిస్తాయని వెల్లడి

న్యూఢిల్లీ- నీలగిరివార్త:

నవరాత్రి మొదటి రోజైన సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజ లకు బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో ఆయన దేశ ప్రజలందరికీ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు. దుకాణదారులు అందరూ 'భారతదేశంలో తయారు చేసిన' ఉత్పత్తులను విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. 'మనం గర్వంగా చెప్పుకుందాం - మనం కొనేది స్వదేశీ, మనం అమ్మేది స్వదేశీ' అని ప్రధాని బహి రంగ లేఖలో పేర్కొన్నారు. దేశంలో నూతన జీఎస్టీ సంస్కరణలు అమలులోకి రావడంతో తగ్గిన జీఎస్టీ రేట్లు-375 వస్తువులపై

మిగతా 2వ పేజీలో..

## ఆక్రమణల తొలగింపులో వెనక్కి తగ్గం

- ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. 2 లో..








2 లో..

# రూ. 1.95లక్షలు!

### సింగరేణి కార్మికులకు బోనస్.. లాభాల వాటా పంచిన ప్రభుత్వం

- భద్రత లేని కార్మికులకు బరోసా ఇచ్చాం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సమస్త రంగాల్లోకి సింగరేణి విస్తరించాలి : డిప్యూటీ సీఎం భట్టి
- ప్రభుత్వ సహకారంతో సాధిస్తాం : సింఎండీ ఎన్. బలరామ్

సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో ఉద్యోగులకు 34% లాభాల వాటా బోనస్ చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి వెల్లడించారు.

## దమ్ముంటే బిల్డర్లు.. నాయకుల ఆక్రమణలు కూల్చండి

- పేదల ఇళ్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా
- ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా
- పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త
- గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటెల



మేడ్చల్- నీలగిరివార్త:

హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభు త్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమ ణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాం గం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజ మెత్తారు.గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పేదల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియా తో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడ మేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ.2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజుల రామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటున్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ.5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటు-న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పొగొట్టు-కొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు.దేశం ఇంకో దేశం మీద దాడి

మిగతా 2వ పేజీలో..

# మరో ఎన్నికల సమరం,ముహూర్తం ఫిక్స్!

- స్థానిక సంస్థల ఎన్నికల బరిలో గెలుపెవరిదో?
- సుదీర్ఘ కసరత్తు తర్వాత దసరాలోగా షెడ్యూల్ ?
- వచ్చే నెలలో ఎన్నికలు ?
- రిజర్వేషన్ల అమలుకు ఉత్తర్వులు
- రెండు రోజుల్లోగా ఖరారు చేసి పంపాలని కలక్టర్లకు ఆదేశం




(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణలోమరో ఎన్నికల సమరానికి రంగం సిద్ధం అవుతోంది. సుదీర్ఘ కసరత్తు తరువాత దసరా లోగానే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయాలనే నిర్ణయానికి వచ్చారు. రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక జీవోతోనే వెళ్లేందుకు సిద్ధమైంది. ఈ మేరకు స్థానికఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు సంబంధించి ప్రత్యేక ఉత్తర్వులు విడుదల చేయనున్నారు. రెండు రోజుల్లోగా వాటిని ఖరారు చేసి పంపాలని జిల్లాల కలక్టర్లకు సర్కారు ఆదేశాలిచ్చింది. దీంతో, వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు కసరత్తు జరుగుతోంది. బీసీల రిజర్వేషన్ల వ్యవహారంపై కేంద్రం ఎటూ తేల్చకపోవడంతో పెంచిన రిజర్వేషన్లను అమలు చేసేందుకు వీలుగా పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285(ఎ) లో చేసిన సవరణలతో జీవోజారీ చేసేందుకు సర్కారు సిద్ధమైనట్టు సమాచారం. విజయదశమి లోగా షెడ్యూలు విడుదలకు వీలుగా వార్డులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, జడ్పీ చైర్మన్‌ల ఎన్నికకు అవసరమైన రిజర్వేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని, రెండు రోజుల్లోగా వాటిని ఖరారు చేసి పంపాలని కలక్టర్లకు సర్కారు ఆదేశాలిచ్చింది. కాగా రిజర్వేషన్‌ల ఖరారుకు అవసరమైన సమాచారం మొత్తాన్నీ ప్రభుత్వం జిల్లాల కలక్టర్లకు

మిగతా 2వ పేజీలో..



## సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌గఢ్ సుముఖత

- నీటమునిగే భూమికి పరిహారం చెల్లింపునకు ఉత్తమ్ అంగీకారం

రాయ్‌పూర్- నీలగిరివార్త:

తెలంగాణ రాష్ట్రంలోని సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్‌కు ఎన్‌ఓసీ ఇచ్చేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాయ్‌పూర్‌లో సీఎం విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కలిశారు. నీటమునిగే భూభాగం పరిహారం భరించేందుకు తెలంగాణ అంగీకారం తెలిపింది. ములుగు జిల్లాలో

మిగతా 2వ పేజీలో..

## ఆక్రమణల తొలగింపులో వెనక్కి తగ్గం

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమ ణల నుంచి రక్షించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు తెలిపారు. హైదరాబాద్ నగ రంలో దాదాపు 60 చెరువులు కనుమరు గయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు వివ రించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమ ణలనే తొలగించాం అని పేర్కొన్నారు.

## బంగారం ధరలు మరింత ప్రియం

### వరుసగా పెరుగుతున్న ధరలతో బెంబేలు

**న్యూఢిల్లీ :** బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లి పోతున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి. దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3వేలు పెరిగింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగా రం ధరపై రూ.430 పెరగడంతో రూ.1,12,580 దగ్గర అమ్ము డవుతోంది.ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరిగింది.

## సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు సుముఖత

మొదటిపేజీ తరువాయి..

6.7 టీఎంసీ సామర్థంతో ఈ సమ్మక్క సాగర్ డ్యామ్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుంది. రామప్ప-పాఖాల లింక్ కెనాల్ కింద కొత్తగా 12,146 ఎకరాలకు నీరు అందుతుంది. వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, ఖమ్మం జిల్లాలకు లబ్ధి చేకూరుతుంది. నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు సమ్మక్కసాగర్ పరిష్కారం దక్కుతుంది. 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్‌తో భారీ ఇంజనీరింగ్ డిజైన్ కింద మూడు పంప్‌హౌసులు, క్రాస్ డ్రెయినేజ్ వర్క్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించ నున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 73 హెక్టార్ల భూభాగం నీట మునిగే అవకాశం ఉంది. పరిహారం, పునరావాసం భరించేందుకు తెలంగాణ సిద్ధం అని ఛత్తీస్ఘడ్ సిఎంకు మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు.

## దమ్ముంటే బిల్డర్లు.. నాయకుల ఆక్రమణలు కూల్చండి

మొదటిపేజీ తరువాయి..

చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు–.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు. ఇళ్లను కూలగొట్ట డంతో నిన్న రాత్రి అంతా ఆ పిల్లలతో వర్షంలోనే తడుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు– స్తంభాలు కూలగొట్టి, కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుం డా చేశారని మండిపడ్డారు. ఇక్కడి పేదల దీనాస్థితి చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించాలని హితవు పలికారు. బ్రోకర్లను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి.. కానీ 40 ఏళ్ల నుంచి ఇక్కడ ఉంటున్న పేదల ఇళ్లను కూలగొట్టి ఆడబిడ్డలకు బతు కమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారని ధ్వజమె త్తారు. రూ. 15 వేల కోట్ల స్థలాలు కాపాడామని హైడ్రా అధికారులు అంటు–న్నారని.. కానీ ఇక్కడ ఉంది 300 గుడిసెలు, పేదల ఇళ్లని చెప్పు కొచ్చారు. పేదల ఇళ్లని కూలగొట్టి రూ.15 వేల కోట్ల స్థలాలు కాపాడా మని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడానికి సిగ్గు ఉందా అని ఫైర్ అయ్యారు. ఇప్పటికైనా బస్తీ వాళ్లతో ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు.

## స్వదేశీ ఉత్పత్తులను వాడండి

మొదటిపేజీ తరువాయి..

వర్తిస్తాయని పేర్కొన్నారు. ఆటోమొబైల్స్ నుంచి రోజువారీ విని యోగ వస్తువుల వరకు ఈ జీఎస్టీ తగ్గిం పు జరిగిందని తెలిపారు. జాతినుద్దేశించి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ మాట్లా డుతూ ఆదాయపు పన్ను సంస్కరణలతో పాటు, నేటి నుంచి అమల్లోకి వచ్చే జీఎస్టీ రేటు సవరణలతో భారతీయులు ... 2.5 లక్షల కోట్లు ఆదా అవుతుందన్నారు. ప్రధాని దీనిని 'బచత్ ఉత్సవ్'గా అభి వర్ణించారు.తగ్గిన జీఎస్టీ రేట్లు పేదలకు, మధ్యతరగతికి గొప్ప ఉపశమనం కలిగి స్తాయని చెప్పారు.ఈ సంస్కరణల తో యువత, రైతులు, మహిళలు, దుకాణదారులు, వ్యాపారులు, వ్యవస్థాపకులు అందరూ గొప్ప ప్రయోజనం పొందుతారని అన్నారు.

## మరో ఎన్నికల సమరం,ముహూర్తం ఫిక్స్!

మొదటిపేజీ తరువాయి..

అందించింది. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను 2024లో నిర్వహించిన కులగణన వివరాల ప్రకారం ఖరారు చేయాలని కలక్టర్లకు సూచిం చింది. ఆ వివరాలన్నింటినీ కలక్టర్లు సోమవారం నిర్వహించే సమావేశంలో క్షేత్రస్థాయి అధికారుల కు అందించి రిజర్వేషన్లను ఖరారు చేయనున్నట్లు సమాచారం. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొన్ని గ్రామాలను మున్సిపాలిటీల్లో విలీనం చేసింది తాజా వివరాల ప్రకా రం రాష్ట్రంలో మొత్తం12,760గ్రామపంచాయతీలు 565 మండ లాలు, 31 జిల్లాలు ఉన్నాయి. 1,12,534 మంది వార్డు సభ్యులు ఉండగా 5,763 ఎంపీటీసీలు, 565మండల ప్రజా పరిషత్‌లు,31 జిల్లా ప్రజాపరిషత్‌లున్నాయి.వీటి ప్రకారం రిజర్వేషన్‌లను ఖరారు చేయనున్నారు. ఖరారు చేసిన రిజర్వేషన్ల స్థానాల వివరాలన్నిం టినీ సీల్డ్ కవర్‌లోఉంచి, నివేదికలను మంగళవారం సాయంత్రాని కల్లా ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు. ఇటు అధికార పార్టీ ఎన్నికలకు ఇది సరైన సమయంగా భావిస్తోంది. రిజర్వేష న్లతో పాటుగా పథకాల అమలు తమకు కలిసి వస్తాయని అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఎన్నికలకు సిద్ధం కావాల్సి ఉందని పూర్తిగా తమకు అనుకూల ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.కాగా ఇదే సమయంలో ప్రభుత్వం పైన క్షేత్ర స్థాయి లో ఉన్న వ్యతిరేక పరిస్థితులు తమకు అనుకూలంగా మారుతా యని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.ఈ వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల ఖాయంగా కనిపిస్తోంది. దీంతో ఈ ఎన్నికల సమరంలో ఏ పార్టీ పైచేయి సాధిస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# లాభాల వాటా ప్రకటించిన ప్రజా ప్రభుత్వం





- భద్రత లేని కార్మికులకు బరోసా ఇచ్చాం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సమస్త రంగాల్లోకి సింగరేణి విస్తరించాలి : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ప్రభుత్వ సహకారంతో సాధిస్తాం : సిఎండీ ఎన్. బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో సింగరేణి ఉద్యోగులకు 34% లాభాల వాటా బోనస్ చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర సచివాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో రూ.6,394కోట్ల నికర లాభాలు సాధించిందని అందులో సంస్థ చేపట్టే నూతన ప్రాజెక్టుల కోసం 4,304 కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. మిగిలిన 2,360 కోట్లు నికర లాభాల్లో 34 శాతం 819 కోట్ల రూపాయలను లాభాల వాటా బోనస్‌గా కార్మికులకు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. సింగరేణిలో సుమారు 41,000 మంది కార్మికులకు 34% లాభాల బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.1,95,610 వరకు లభిస్తాయన్నారు. గడిచిన ఏడాదితో పోల్చితే ఈ ఏడాది సగటున ఒక్కరికి 4.4 శాతం అదనంగా రూ.8,289 మేర లాభాల బోనస్ అందుకోవడం విశేషం అని అన్నారు. గత ఏడాది సగటున ఒక్కో కార్మికుడికి 1,87,321 లాభాల బోనస్ చెల్లించడం జరిగిందని అన్నారు. సంస్థలో పనిచేస్తున్న మరో 30వేల మంది భద్రత లేని కాంట్రాక్టు కార్మికులకు బరోసా ఇచ్చాం, ఈ ఏడాది రూ.5,500 బోనస్ ప్రకటించారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా గత సంవత్సరం రూ.5వేల బోనస్ చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు.

### తెలంగాణలోని అన్ని గనులు సింగరేణికి దక్కేలా చూస్తాం : ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి..

తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు బ్లాక్ లు అన్ని సింగరేణి సంస్థకే చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. గతంలో ప్రైవేటు వ్యక్తులు వేలం పాట మార్గం ద్వారా కైవసం చేసుకున్న సత్తుపల్లి, కోయగూడెం ఉపరితల గని బ్లాకులను కూడా తిరిగి సింగరేణికి అప్పగించేందుకు కృషి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ప్రైవేటు సంస్థలకు ధీటుగా పనిచేయాలని, ఓపెన్ మార్కెట్ పోటీ ప్రపంచంలో ఇతరులు తక్కువ ధరకు బొగ్గు అమ్ముతుంటే సింగరేణి సంస్థ కూడా తక్కువ ధరకే బొగ్గు అమ్మే స్థాయికి ఎదగాలని తెలిపారు. దేశానికి వెలుగులు ఇస్తున్న సింగరేణి సంస్థను మరింతగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

### సమస్త రంగాల్లోకి సింగరేణి విస్తరించాలి - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క..

సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొని కొత్త బ్లాక్ లను సాధించాలని, కీలక ఖనిజరంగంలో బ్లాక్‌లను చేపట్టి అభివృద్ధిలోముందుకు సాగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు నిధులు అవసరం ఉంటాయని అందుకోసం సాధించిన నికర లాభాల్లో సుమారు 4,034 కోట్ల రూపాయలను కొత్త ప్రాజెక్టుల కోసం కేటాయించడం జరుగుతుందన్నారు. కార్మికులు సంస్థ అభివృద్ధికి సహకారం అందించాలని, కార్మిక సంఘాలు కూడా సహకరించాలని పేర్కొన్నారు.

### ప్రభుత్వ సహకారంతో సాధిస్తాం - సీఎండీ ఎన్.బలరామ్..

ప్రజా పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల సహకారం మరువలేనిదని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో నైని బ్లాక్ ను సాధించడంతో పాటుగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించిందని అందుకు ప్రభుత్వ సహకారం మరువలేనిదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మేరకు త్వరలోనే కొత్త బొగ్గు బ్లాక్ లను వేలం పాట మార్గం ద్వారా సాధిస్తామని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరెన్నో విస్తరణ ప్రాజెక్టులు చెప్పడంతో పాటుగా పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్ళడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణు గోపాలరావు, షబ్బీర్ అలీ, పార్లమెంటు సభ్యులు పి. బలరాం నాయక్, రామా సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాగమయి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ, గడ్డం వినోద్, దానం నాగేందర్, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహులు సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అండ్ ప్లానింగ్ కే.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఈ అండ్ ఎం.ఎం.తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ బి వెంకన్న, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ టి. శ్రీనివాస్, జనరల్ మేనేజర్ పర్సనల్ కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు.

# నగరాలకు తరలిపోతున్న యువత

మొదటిపేజీ తరువాయి..

2024 లెక్కల ప్రకారం దేశ జనాభాలో 63.64 శాతం మంది గ్రామాల్లో నివసిస్తున్నారు. వీరిలో 20-30 సంవత్సరాల మధ్య వయసు గల యువత 68 శాతం మంది వున్నారు.18 నుండి 35 సంవత్సరాల లోపు వున్న గ్రామీణ యువకుల్లో 77.1 శాతం మంది, యువతుల్లో 66.2 శాతం మంది స్థానికంగా దొరుకుతున్న పనులతో ప్రస్తుతం ఉపాధి పొందుతున్నారు. అయితే యువకుల్లో 82 శాతం మంది, ముఖ్యంగా 18-25 సంవత్సరాల యువకుల్లో 84.7 శాతం మంది, అలాగే యువతుల్లో 72 శాతం మంది, అందులో 18-25 మధ్య వయస్కులలో 74.2 శాతం మంది ప్రస్తుతం చేస్తున్న పనుల్లో కొనసాగడానికి ఇష్టపడడం లేదని ఈ సర్వే తెలిపింది. దీనికి ప్రధాన కారణాలు వ్యవసాయ దిగుబడులు ఏడాదికేడాది తగ్గిపోతున్నాయని 68 శాతం మంది, తమ కుటుంబాన్ని పోషించుకోవడానికి అవసరమైనంత భూమి లేదని 46 శాతం మంది, కుటుంబ అవసరాలకు సరిపడ ఆదాయం వ్యవసాయం నుండి రావడం లేదని 63 శాతం మంది యువత అభిప్రాయపడినట్లు ఈ నివేదిక ప్రకటించింది. తరతరాలుగా వెంటాడుతున్న సామాజిక వివక్ష కూడా గ్రామాల నుండి యువత వెళ్లిపోవాలనుకోవడానికి మరో ముఖ్య కారణంగా వుంది. వ్యవసాయ రంగం నేడు ఎదుర్కొంటున్న అన్ని కష్టాలకు ప్రధాన కారణం ఆ రంగం పట్ల మన స్వదేశీ పాలకుల విధానాలే. భూ సమస్య పరిష్కరించకుండా గ్రామీణాభివృద్ధి సాధ్యం కాదని తెలిసి భూసంస్కరణలను ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేశారు. భూస్వామ్య కుటుంబాల దగ్గర వున్న భూమిని పంపిణీ చేయకుండానే వారిని ఆధునిక పెట్టుబడిదారులు గా, పెద్ద వ్యాపారులుగా మార్చారు. వ్యవసాయ విధానాల పేరుతో గ్రామాల్లోని కొద్దిమందిని ధనిక రైతులుగా మార్చి అసంఖ్యాకంగా వున్న చిన్న, సన్నకారు రైతుల, వ్యవసాయ కార్మికుల జీవితాలను మరింతగా దిగజార్చారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు లేకుండా వ్యవసాయం చేయడం సాధ్యంకాదు. వీటికి తోడు గిట్టుబాటు ధరలు లేకపోవడం, విద్యా వైద్యం, కుటుంబ అవసరాలు, ఆపదల లాంటి ప్రతి సందర్భంలోనూ అప్పు తప్ప మరో గత్యంతరంలేని పరిస్థితి ఏర్పడింది. వీటన్నింటివల్ల ఒకవైపు రైతుల ఆత్మహత్యలు, మరోవైపు కూలీల వలసలు పెరిగాయి. తరతరాలుగా గ్రామాలను వెంటాడుతున్న కుల వివక్ష, సామాజిక అంతరాల దుర్భర పరిస్థితుల్లో పుట్టి పెరుగుతున్న యువత ఇదే కష్టాలను అనుభవించడానికి ఎందుకు సిద్ధ పడతారు? అందుకే గ్రామాల నుండి యువతరం తరలిపోతున్నది. ప్రతి ముగ్గురిలో ఒకరు వలస వెళుతున్న పరిస్థితికి చేరాం. గ్రామాల నుండి వలస వస్తున్న ఈ యువతను ఇముడ్చుకునే స్థితి మన నగరాలకు, పట్టణాలకు ఉందా? అంతర్రాష్ట్ర రైళ్ళలో జనరల్ బోగీలతో పాటు రిజర్వేషన్లలో ప్రతిరోజు వేలాది యువత పనుల కోసం ఒక మూల నుండి మరో మూలకు వలసలు వెళుతున్న దృశ్యాలు చూస్తూనే వున్నాము. గ్రామాల నుండి వెళుతున్న యువత ఎక్కువ భాగం బొంబాయి, కలకత్తా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, పూణే, సూరత్ లాంటి నగరాలకు చేరుకుంటున్నారు. కేరళ, మన రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల నుండి గల్ఫ్ దేశాలకు కూడా వలస వెళుతున్నారు. ఇలా వలస వెళ్లిన వారికి సరైన ఉపాధి అవకాశాలు, వేతనాలు, కనీస సౌకర్యాలు, కార్మిక చట్టాల లాంటివి ఏవీ అమలు కావడంలేదు. దేశ స్థూల ఆదాయం పెరుగుతుందని పాలకులు చెబుతుంటే మరోవైపు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నట్లు అనేక నివేదికలు చెబుతున్నాయి. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం 2022 నాటికి వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో 53.4 శాతం, తయారీ రంగంలో 19.4, నిర్మాణ రంగంలో 20.5, వ్యాపారాల్లో 15.0, ఎలక్ట్రిసిటీ, గ్యాస్ వాటర్ సరఫరాలో 0.7, గనులు, క్వారీల్లో 0.5, హోటళ్లు, రెస్టారెంట్లలో 2.7, ట్రాన్స్పోర్ట్ 5.6, ఐ.టి ఇతర సేవా రంగాల్లో 3.4 శాతం మంది ఉపాధి పొందుతున్నారు. 2019 నుండి 2022 నాటికి ఇదే రంగాల్లో ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గినట్లు ఇండియన్ ఎంప్లాయిమెంట్ 2024 రిపోర్టు ప్రకటించింది. 22 సంవత్సరాల వయసు వున్న యువతలో 83 శాతం మంది ఉపాధి సమస్యను ఎదుర్కొంటున్నారని, ఉపాధి పొందుతున్న ఆ కొద్దిమందికి కూడా కనీస వేతనాలు అందడం లేదని ఈ నివేదిక స్పష్టం చేసింది. అజీమ్ ప్రేమ్జీ జీ యూనివర్శిటీ నివేదిక ప్రకారం రెగ్యులర్ వేతనాలు పొందుతున్న కార్మికుల్లో 57 శాతం మంది నెలకు పది వేలు, క్యాజువల్ కార్మికుల్లో 59.3 శాతం మంది ఐదు వేల నుండి ఏడున్నర వేలు మాత్రమే వేతనాలుగా పొందుతున్నారు. గ్రామాల్లో భూ సమస్యను పాలకులు పరిష్కరించకపోవడం యువత పట్టణాలకు తరలి వెళ్లడానికి కారణమైతే, పట్టణాల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమల పట్ల పాలకుల విధానాలు ఉపాధి తగ్గడానికి మరో కారణం. వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి పొందుతున్న వారిలో 74.31 శాతం మంది చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లోనే వుంటున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఈ పరిశ్రమలు వెన్నెముకగా ఉన్నాయి. వీటికి తగిన ప్రోత్సాహాలు,రాయితీలు ఇవ్వాల్సిన పాలకులు వీటిని దేశీయ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు బలిపెడుతున్న పరిస్థితి కొనసాగుతున్న నేపథ్యం. భవన నిర్మాణం, ఆటో, టాక్సీ, ఇంటి పని, షాపుగుమస్తాలు, వాచ్ మెన్లు లాంటి పనులకు పోటీ పెరిగి వేతనాలు తగ్గిపోతున్నాయి. పట్టణాల్లో గృహ వసతి ఒక పెద్ద సమస్యగా వుంది. విద్యా వైద్యం, పౌరసేవల నుండి ప్రభుత్వాలు తప్పుకోవడంతో పట్టణ పేదలపై భారాలు పెరుగుతున్నాయి. గ్రామీణ కష్టాల నుండి కనీస విముక్తి పొందడానికి పట్టణాలకు వచ్చిన యువతకు ఇక్కడ తగ్గుతున్న ఉపాధి అవకాశాలు, వేతనాలు వారి జీవితాలను మరింత ఛిద్రం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సమస్యను పరిష్కరించకుండా, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేయకుండా దేశాభివృద్ధి గురించి ఎన్ని కబుర్లు చెప్పినా అవి యువత ఆశలను నెరవేర్చలేవు. ఎన్నికల సమయంలో ప్రకటించే సంక్షేమ పథకాలు తాత్కాలికంగా ఆకలిని వాయిదా వేయగలవే కానీ, ఆకలిని తీర్చలేవు. దేశం నిజమైన స్వావలంబన సాధించాలంటే వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధికి పాలకులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. అందుకు యువత ఉద్యమాలకు సిద్ధం కావల్సిన ఆవశ్యకత ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గాజుల రామారంలో హైడ్రా కూల్చివేతలపై కేటీఆర్ ఫైర్!

మొదటిపేజీ తరువాయి..

రెండు సంవత్సరాల్లో చేసిందేమీ లేదని విమర్శించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని పెద్దల ఇళ్లకు వెళ్లదంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి సోదరుడితో పాటు మంత్రులు పొంగులేటి, వివేక్ వంటి వారు ప్రభుత్వ స్థలాల్లో, చెరువులపైన ఇళ్లు కట్టినా వారిని కూల్చివేయలేదంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

### దొంగను దొంగ లెక్క చూడక మరెలా చూస్తారు?

ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులోనే వివేక్, పొంగులేటి, కేవీపీ ఇండ్లు ఉన్నాయని తెలిపారు. శని, ఆదివారాలులు వచ్చాయంటేనే పేద ఇండ్లను హైడ్రా కూల్చివేస్తోందని మండి పడ్డారు. హైదరాబాద్‌ను కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశామని 42 ఫ్లైఓవర్లు కట్టామన్నారు. రాహుల్ గాంధీకి హైడ్రా కూల్చివేతలు, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏవీ కనపడవని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి జెండా కాంగ్రెస్ అయినా ఎజెండా బీజేపీదేనని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్‌లు రెండూ ఒక్కటేనని మతాల మధ్య చిచ్చుపెడుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో ఒక్క పంచాయితీ కూడా లేదని. పదేళ్లు జోర్దార్‌గా నడిచిన పాలన ఇప్పుడు ఆగమైందన్నారు. కేసీఆర్ రూ.లక్ష ఇస్తే తులం బంగారం కూడా ఇస్తామన్నారని ఇచ్చారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అప్పుడు ఎక్కడా పుడ్తలేదని ఏ ముఖ్యమంత్రి అయినా అంటారా? అని నిలదీశారు. రాష్ట్రానికి సీఎం అయి ఉండీ ఇలా మాట్లాడతారా? దొంగను దొంగ లెక్కచూడక మరెలా చేస్తారని ప్రశ్నించారు.ఎంతో మంది సీఎంలను చూశామని ఇలాంటి సీఎంను ఎక్కడా చూడలేదన్నారు.ఇస్తామన్న హామీలపై నిలదీస్తే నన్ను కోసుకు తింటారా? అంటున్నాడని బీఆర్ఎస్ హయాం లో కరోనా టైమ్‌లోనూ ఏ సంక్షేమ పథకం ఆపలేదని బీఆర్ఎస్ హయాంలో కట్టిన వాటినే ఇప్పుడు ప్రారంభిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. మనం కట్టిన ఫైఓవర్లకు సున్నం వేసి ఇప్పుడు ప్రారంభిస్తున్నారన్నారు.

### మోదీ జీఎస్టీ తగ్గించి పండగ చేస్కో అంటున్నడు

ప్రధాని మోదీ హెచ్1బీ వీసాల గురించి ఏమైనా చెప్తాడేమోనని అనుకున్నానని.. జీఎస్టీ తగ్గించి పండుగ చేసుకో అని చెప్తున్నారని ఆరోపించారు. మొన్నటిదాకా రక్తం తాగి.. ఇప్పుడు జీఎస్టీ తగ్గించి పండగ చేస్తో అంటే ఎలా? అని నిలదీశారు. నాడు గ్యాస్ ధర 450 ఉంటే ఇప్పుడు వెయ్యి దాటిందన్నారు. ముడి చమురు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గలేదని.. ఇస్తామన్న రెండుకోట్ల ఉద్యోగాలు ఎక్కడ? అని ప్రశ్నించారు. మతం పేరిట రాజకీయం చేయడం మాత్రమే బీజేపీకి, మోదీకి వచ్చునన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత హైదరాబాద్‌లో ఉచిత మంచినీళ్లు ఆపేస్తారని జూబ్లీహిల్స్ ఎన్నిక కోసం రాష్ట్రం మొత్తం ఎదురుచూస్తోందని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ల రూపంలో రేవంత్‌రెడ్డికి గుణపాఠం చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గతంలో జూబ్లీహిల్స్‌లో 4700 మెజారిటీ వస్తే ఈ సారి 10వేలు దాటాలన్నారు. అడ్డగోలు పైసలతో అలవిగాని హామీలతో ప్రమాణం చేస్తామని కాంగ్రెస్ నేతలు వస్తారని.. తప్పిదారి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని వాళ్లను ఎక్కడ కొట్టాలో అక్కడే కొట్టాలన్నారు. జూబ్లీహిల్స్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం
23.09.2025


## వైభవంగా సాయి వైభవ్ జ్యువలరీ షోరూం ప్రారంభం

- యాంకర్ హిమజ సందడి




**తాండూరు, సెప్టెంబర్ 22 :**

వైభవంగా సాయి వైభవ్ జ్యువలరీ షోరూం యాంకర్ హిమజ ప్రారంభించారు. సోమవారం తాండూరు పట్టణంలోని గాంధీ చౌక్ లో సందడి యాంకర్ హిమజా సందడి చేసింది. అదే విదంగా జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక, రాధికా, స్వరూప, హరిత, దివ్య, కందుకూరి మురళికృష్ణ , శ్యామ్ చారీ, బ్రాహ్మచారి, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి లు రాజ్యాధికారం సాధించడానికి సంఘటితం కావాలి

- తెలంగాణ రాజ్యాధికార పార్టి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

బహుజనులు మైనార్టీలు నిరుపేదలందరూ ఓట్లు వేసి అగ్రవర్ణాలకు చెందిన నాయకులను గెలిపించడం వలన అధికారంలో వాళ్లే ఉంటున్నారని ముఖ్యమంత్రిగా కూడా అగ్రవర్ణాలకు చెందిన వారే ఉండి బీసీలను అణగదొక్కుతున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన తర్వాత వట్టే జానా యాదవ్ తొలిసారిగా సూర్యాపేట పట్టణానికి విచ్చేసిన సందర్భంగా టిఆర్పి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ఆయనకు ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ఘన స్వాగతం పలికారు. ఎస్వి కాలేజీ నుండి పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా, శంకర విలాస్ సెంటర్, ఎంజీ రోడ్డు మీద కొత్త బస్టాండ్ వరకు భారీ ఊరేగింపును నిర్వహించారు. మహిళలు కోలాటం ఆడుతూ, డప్పు వాయిద్య బృందాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలుచోట్ల అభిమానులు బాణాసంచ కాల్చుతూ పట్టణంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో కార్యకర్తలను ఉద్దేశించి వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ ఏ పార్టి లో వున్నా అగ్రవర్ణాల నాయకులు అందరూ కలిసిమెలిసి పనిచేస్తారని నష్టపోయేది బీసీలేనని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రజలు గోసపడినారని, తర్వాత వచ్చినటువంటి తెలంగాణలో కూడా ప్రజలకు న్యాయం జరగలేదని ఆయన అన్నారు. ప్రశ్నించిన వారిపై అనేక కేసులు పెట్టి జైల్లో పంపించడానికి రకరకాలుగా ప్రయత్నాలు జరిగాయని ఆయన తెలిపారు. జనాభా లో అధిక సంఖ్యలో ఉన్న బీసీలు ఎస్సీలు మైనార్టీలు ఓట్లు వేసి బీసీలను గెలిపిస్తే రాజ్యాధికారం బీసీలకు వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కాబట్టి బీసీలందరూ ఐక్యమై రాబోయే ఎన్నికలలో బీసీలను ఎన్నుకోవాలని తద్వారా రాజ్యాధికారం సాధించటానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని ఆయన తెలిపారు. అగ్రవర్ణాల నాయకుల కబంధహస్తాల నుంచి బయటకు రావాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన బీసీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## వివిధ పార్టీల నుండి టిఆర్ పి లో భారీగా చేరికలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఈరోజు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో కేతేపల్లి మండల పరిధిలోని చీకటిగూడెం సర్పంచ్ కోట వెంకటేశ్వర్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరారు. ఆయన వెంట కోట పూర్ణ చంద్రయ్య,చిముట ఉపేందర్ యాదవ్,వెంపటి రమేష్, కుంచం అంజి, కీసరి నాగరాజు,కోట వీరయ్య, గోపయ్య, మూతినేని శ్రీనివాస్,పార్టీ లో చేరినారు.



## కొలువుదీరిన దుర్గాదేవి

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 23**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మద్దిరాల మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనవి తొమ్మిది రోజులు దుర్గాదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తూ అమ్మవారిని తొమ్మిది రోజులు తొమ్మిది అవతారం ఎత్తుతుందని చండీ ఉపవాసకులు ఆమంచి అనంతరామశాస్త్రి తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి మాలలు ధరించడం జరిగినది నవరాత్రులు పూజలు చేస్తూ దుర్గ మాత అమ్మవారి దయ అందరిపై ఉండాలని కోరుకుంటూన్నారు ఈ కార్యక్రమంలో మాలాదారులు యాటకారి మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు



# ఆసాంతం రక్తి కట్టించిన దేవీ వైభవ ప్రవచనం

## - మంత్రముగ్ధులైన భక్తజన సందోహం

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

కొన్ని వందల సంవత్సరాల క్రితం స్వయం వ్యక్తమైన శ్రీ కనకదుర్గ అమ్మవారు హుజూర్ నగర్ పట్టణాన్ని,ప్రజలను చల్లగా చూస్తూ కోరిన వరాలను ఇస్తూ భక్తుల పాలిట కొంగుబంగారమై నిత్యం పూజలను అందుకుంటున్న "అమ్మలగన్నయమ్మ"శ్రీ స్వయం వ్యక్త కనకదుర్గమ్మ తల్లి భాద్రపద బహుళ అమావాస్య ఆదివారం హరిద్రాదేవిగా (పసుపుతో) భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీ నోరి నారాయణ మూర్తి చే అమ్మవారి అవతాల వైభవాన్ని అత్యంత వైభవంగా వీనుల విందుగా ప్రవచించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.నిర్వాహకులు నోరి నారాయణమూర్తి ని ఘనంగా సన్మానించారు.అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేశారు.ఆలయ నిర్వాహక కమిటీ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అత్యంత వైభవంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి సోమవారం నుండి శ్రీ కనకదుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి.ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధన, అఖండ దీపారాధనతో ఉదయం వేదమూర్తులు బ్రహ్మశ్రీ పోతావజ్జుల పాల్గొన శర్మ,ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని నరసింహాచార్యులు చే అమ్మవారి మూలమూర్తికి పంచామృతాలతో,పంచసూక్తలతో అభిషేకం నిర్వహించి శ్రీ కనకదుర్గ అమ్మవారిని 'బాలా త్రిపుర సుందరిగా' సర్వాంగ సుందరంగా అలంకరించారు.

సాయంకాలం ప్రదోషకాల సమయంలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవికి కల్పోక్త ప్రకారంగా షోడశోపచారాలు నిర్వహించి, సహస్ర నామాలతో కుంకుమార్చన, ధూప దీప నైవేద్యాలు,మహామంత్రం నిరాజనం సమర్పించి అర్చకులు తీర్థ ప్రసాద వినియోగం చేశారు.ఈ సందర్భంగా అన్నమయ్య భక్త భజన మండలి వారిచే భక్తి గీతాలాపన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య భక్త భజన మండలి సభ్యులు ఆలపించిన భక్తి భజన కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు బాచిమంచి వేంకటేశ్వర్లు,బాచిమంచి చంద్రశేఖర్ శర్మ దంపతులు,ఆకుల




రాము,పులిచింతల సత్యనారాయణ రెడ్డి,కంచర్ల అరవింద్ రెడ్డి,దేవరం శ్రీకాంత్ రెడ్డి, మునావర్ రాజా,దేవరం సురేష్ రెడ్డి, చప్పిడి బిక్షం, మన్యం వెంకటేశ్వర్ రెడ్డి,పుష్ప,దామెర అనంతలక్ష్మి,వెన్న పద్మ,తాటి శేఖర్ రెడ్డి, పులిచింతల రాములమ్మ,తాటి రాధిక, కంచర్ల సరిత,కొట్టు ధనమ్మ,దేవరం సుధా రెడ్డి,దేవరం తేజ,తాటి ప్రమీల,దేవరం పుష్ప,కంచర్ల రమణ,బాబుల్ రెడ్డి,తాటి పద్మ,తాటి రమణ,తాటి సునీత,నరేందర్ రెడ్డి,కొట్టు రామకోటయ్య, పులిచింతల లక్ష్మీనరసింహారెడ్డి,కంచర్ల శ్రీనివాసరెడ్డి, సరిత,పి.వెంకటరెడ్డి, దేవరం రవీందర్ రెడ్డి, కవిత,చింతలపూడి రాజేష్,దివ్య విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డెక్కన్ ఫ్యాక్టరీ పై బీహార్ కార్మికుల దాడి,అద్దాలు,ఫర్నీచర్ ధ్వంసం

**ఇటీవల ఫ్యాక్టరీ లో బీహార్ కు చెందిన కార్మికుడు మృతి....**

**నష్టపరిహారం ఇస్తామని చెప్పి మేనేజ్మెంట్ మాట తప్పడంతో**

**ఆగ్రహించిన కార్మికులు....**

**పరిస్థితి అదుపుచేయబోయిన పోలీసుల పైనా దాడికి దిగిన**

**ఆందోళన కారులు...**

**పోలీసులను పరుగులు పెట్టించి కర్రలతో కొట్టిన**

**ఆందోళన కారులు...**

**ప్రాణ భయంతో ఘటనా స్థలం నుంచి పరారైన పోలీసులు...**

**పోలీసు వాహనం పై రాళ్ల దాడి చేసిన బీహారీలు...**

**సూర్యాపేట జిల్లాలో బీహార్ కూలీలు బీభత్సం చేశారు.**

**రోడ్లపై విధ్వంసం చూసి భయంలో పరుగులు తీశారు పోలీసులు.**

**జనం అయితే వణికిపోయారు.**

**పాలకీడు మండలం లోని డక్కెన్ సిమెంట్ ఫ్యాక్టరీ**

**దగ్గర జరిగిన ఘటన సంచలనంగా మారింది.**

**నీలగిరి వార్త పాలకీడు**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో డక్కెన్ సిమెంట్ ఫ్యాక్టరీ లోదాదాపుగా 250 మంది బీహార్ కూలీలు పని చేస్తున్నారు. ఆదివారం రోజున ఫ్యాక్టరీలో పని చేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ఓ కార్మికుడు వాటర్ ట్యాంక్ కడుగుతూ.. జారీ క్రిందపడి చనిపోయాడు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని యాజమాన్య%శీ% తో రాత్రి 9గంటలకు చర్చలు ఫలించక పోవటంతో సోమవారం రోజు ఉదయం వరకు వేచి చూసి చర్చలకు పిలువక పోవటంతో కోపోదృక్తులైనబీహారీ లు డెక్కన్ ఫ్యాక్టరీ ఆఫీస్ పై దాడి చేస్తారనే ముందస్తు ఆలోచనతో ఫ్యాక్టరీ వాళ్ళు పోలీస్ లను పిలిపించగా, నష్ట పరిహారం ఇవ్వకుండా పోలీస్ లను పిలిపించి మాపై దాడి చేపిస్తారనే కోపంతో ఫర్నిచర్ ధ్వంసం చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడం తో కోపంలో ఉన్న బీహారీలు రెచ్చిపోయి పోలీస్ ల వాహనాల ధ్వసం చేసి పోలీస్ ల చేతులోని లాటి లను గుంజాకొని వారిని వెంబదించి కొట్టటం జరిగింది. ఈ ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ కాలుకి గాయం కాగా పోలీస్, ఎస్ ఐ కి స్వల్ప గాయాలయ్యాయి. కొట్టటం జరిగింది.బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వకపోవటంతో బీహార్ రాష్ట్రానికి చెందిన కూలీలు అందరూ సెప్టెంబర్ 22వ తేదీ సోమవారం ఉదయం ఫ్యాక్టరీ ఆఫీసుకు వచ్చారు. నష్టపరిహారం విషయంలో మేనేజ్ మెంట్ నుంచి ఎలాంటి క్లారిటీ రాకపోవటంతో.. బీహార్ కూలీలు అందరూ ఫ్యాక్టరీ ముందు ధర్నా నిర్వహిస్తున్నారు ఇంతలో పోలీసులు రావడంతో మాట మాట పెరిగి పరిస్థితి ఒక్కసారిగా రణరంగంగా మారిపోయింది బీహార్ కూలీలు ఒక్కసారిగా ఆగ్రహంతో ఊగిపోయారు. ఫ్యాక్టరీ ఆఫీస్ ధ్వంసం చేశారు. అద్దాలు పగలగొట్టారు. ఆఫీస్ మొత్తాన్ని ధ్వంసం చేశారు.




**పోలీసులపైన దాడి...**

విషయం తెలిసి ఫ్యాక్టరీకి వచ్చిన పోలీసులపైనా తిరగబడ్డారు బీహార్ కూలీలు. ఫ్యాక్టరీ ఆవరణలో అరాచకం చేశారు. పరిస్థితి చక్కదిద్దటానికి ప్రయత్నించిన పోలీసులను తరిమి తరిమి కొట్టారు. ఓ పోలీస్ కానిస్టేబుల్ ను కూలీలు పరిగెత్తించి మరీ కొట్టారు. పోలీస్ జీపుపై రాళ్లు రువ్వారు. ఫ్యాక్టరీ ఆఫీసుపైనా రాళ్లు రువ్వారు. అడ్డొచ్చిన అందర్నీ కొట్టారు. పోలీస్ వాహనాన్ని ధ్వంసం చేయటంతోపాటు.. రాళ్లతో విచక్షణారహితంగా దాడికి దిగారు. హోంగార్డ్ కు గాయాలు అయ్యాయి.

ఈ పరిణామాలతో డక్కెన్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆవరణలో హై టెన్షన్ నెలకొంది. విషయం తెలిసి భారీ సంఖ్యలో పోలీసులు ఫ్యాక్టరీ దగ్గరకు చేరుకున్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. రాళ్లతో దాడి




చేసినోళ్లను.. పోలీసులను పరిగెత్తించి కొట్టిన బీహార్ కూలీలపై కేసులు పెట్టారు.

## ముదిగొండలో సహకార పరపతి సంఘం భవనం ప్రారంభించిన డిప్యూటీ సీఎం

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 22.**

ముదిగొండ మండల కేంద్రంలో నిర్మించిన విశాల సహకార పరపతి సంఘం భవనాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు మరింత సౌకర్యాలు అందేలా సొసైటీ భవనం ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తుపాకుల వెలగొండ స్వామి మరియు స్థానికులు పాల్గొన్నారు.



# తాతిరెడ్డి మల్లమ్మ పార్ధీవదేహానికి నివాళులు అర్పించిన వెన్నా

**మార్కాపురం సెప్టెంబర్ 22 నీలగిరి వార్త: ప్రతినిధి**

మార్కాపురం తర్లుపాడు మండలం మీర్జేపేట మాజీ సర్పంచ్ మల్లారెడ్డి తల్లి మల్లమ్మ (85)అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్నా వైసీపీ సీనియర్ నాయకులు,మాజీ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు వెన్నా హనుమారెడ్డి వారి నివాసానికి వెళ్ళి ఆమె పార్దిక దేహానికి నివాళులు అర్పించారు.ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఆయనతో పాటు నివాళులు అర్పించిన వారిలో తర్లుపాడు మండల వైయస్సార్ సిపి కన్వీనర్ మురాజీ, తదితర నాయకులు పాల్గొన్నారు.



# అర్బన్ డెవలప్మెంట్ అదారిటీ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్

**మార్కాపురం సెప్టెంబర్ 22 నీలగిరి వార్త : ప్రతినిధి**

మార్కాపురం నగరం నందు జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ షేక్ రియాజ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్ ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి డైరెక్టర్ పదవి రావడానికి సహకరించినందుకు రియాజ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేరూరి రమేష్ గారు, షేక్ కాశింవలి సోను , షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.



# జనసేన పార్టీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి కృషి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి లో దసరా సందర్భంగా జనసేన నాయకులు, పవన్కళ్యాణ్ పాండవ సేన సభ్యులు సోమవారం గ్రామ దేవత వెలగలమ్మ తల్లిని దర్శించటం,తదుపరి రజక వీదిలో దసర సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద కు వెళ్ళి అమ్మవారిని దర్శించుకోవటం జరిగింది.ఆ తదుపరి గ్రామ సచివాలయం వద్దకు వెళ్ళి కార్యదర్శి ని, సచివాలయం సిబ్బంది తో కూటమి ప్రభుత్వం ఆటో వారి కి విజయదశమి సందర్భంగా వాహనమిత్ర పథకం దరఖాస్తులు విషయంలో అర్హత కలిగిన వారందరికీ వేంటనే ఆప్లైన్ చేయాలని తెలిపారు.అలాగే గ్రామంలో ఉన్న సమస్యలను కార్యదర్శి దృష్టిలో పెట్టడం జరిగింది.అక్కడ కార్యదర్శి ముత్యం మాట్లాడుతూ గ్రామంలో పన్నులు బకాయిలు లక్షల్లో ఉండటం వలన చిన్న చిన్న సమస్యలు విషయంలో జాప్యం జరుగుతోంది.అని చెప్పటం జరిగింది.పన్నులు వసూలు విషయంలో , అలాగే గ్రామంలో ఉండే సమస్యలు సర్దుబాటు విషయంలో గ్రామస్థులు కు మా వంతుగా అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తాం అని మనమంతా కలిసి కూటమి ప్రభుత్వం కు మంచిపేరు వచ్చే విధంగా గ్రామంలో సుపరిపాలన అందించటానికి కలిసి పనిచేయటానికి మా వంతు బాధ్యతగా ఉంటాం అని పవన్కళ్యాణ్ పాండవ సేన సభ్యులు జనసేన సినియర నాయకులు కొవ్వూరు ఏఎంసి డైరెక్టర్ కొప్పాక విజయ్ కుమార్,గ్రామాధ్యక్షులు వాసిరెడ్డి వేంకటేష్, కొవ్వూరు మండలం ప్రధాన కార్యదర్శి పెరుగు శివ, ఎంపిటిసి అభ్యర్థి ఎస్ఎంసి వైస్ చైర్మన్ మడిచర్ల నాగరాజు,జనసేన గ్రామ కార్యదర్శి పూటి జగదీష్ మొదలైన సెక్రటరీ ముత్యం కి సచివాలయం సిబ్బంది కి భరోసా ఇచ్చారు



# ఘనంగా దేవీ నవరాత్రుల ప్రారంభం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలంఐ పంగిడి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు చౌటిపల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులుదసరా సందర్భంగా గ్రామ దేవత శ్రీ వెలగలమ్మ తల్లి ఆలయం దగ్గర కు వెళ్లి దర్శించుకోవడం శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆలయం రజకుల వీధిలో నవరాత్రులలో పెట్టిన దుర్గమ్మ తల్లి దగ్గరకు వెళ్లి ప్రత్యేక పూజలు జరిపి దర్శించుకోన్నారు.ఈ కార్యక్రమంలో ఐ. పంగిడి జనసేన పార్టీ సీనియర్ నాయకులు చౌటుపల్లి సాంబశివరావు ఉంగరాల సతీష్ మావూడూరి రాజు, పోలేపల్లి సాయిచరణ్, కార్తీక్ వేల్పూరి రాజు, ఎం శివ, ఎం వెంకటేష్, టేకు చిన్నా జనసేన పార్టీ బీసీ నాయకులు డీఎన్ఎల్ ప్రసాద్ పాల్గొన్నారు.



# విద్యార్థుల ప్రాణాలు కలెక్టర్ కాపాడాలి

## - మామూళ్ల మత్తులో జిల్లా విద్యాశాఖ అధికారులు

**యెమ్మిగనూరు:నీలాగిరి వార్త:సెప్టెంబర్.22**

పాఠశాలల్లోకి డిప్యూటీ డిఈఓ సైతం ప్రైవేటు పాఠశాల యాజమాన్య అనుమతి తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆగ్రహం ఎమ్మిగనూరు పట్టణ మండల విద్యాశాఖ అధికారి అంజనేయులు తక్షణమే సస్పెండ్ చేయాలి ఎమ్మిగనూరు పట్టణం నందు ప్రైవేటు పాఠశాలలు సరైన విద్యాశాఖ నియమ నిబంధనలు ప్రమాణాలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకొని పట్టణంలో రకీబ్ భాష లాంటి విద్యార్థుల ప్రాణాలకు కలెక్టర్ రక్షణ కల్పించాలని కర్నూల్ కలెక్టరేట్ గాంధీ విగ్రహం ముందు విద్యార్థుల సంఘాల జేఏసీ ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టర్ డా" సిరి వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థి సంఘ జేఏసీ నాయకులు ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్, శేఖర్, ఖాజా, ఆఫ్రిది, రఘునాథ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణం నందు సుమారు 42 ప్రైవేటు పాఠశాలలు కలవు ఈ పాఠశాలలో విద్యాశాఖ నియమ నిబంధనలను ఏమాత్రం పాటించకుండా ఇష్టానుసారంగా పాఠశాలలను నిర్వర్తిస్తు ఉన్న విద్యాశాఖ అధికారులు వీటిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అని గత కొన్ని రోజులుగా ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకుని విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని సరైన ప్రమాణాలు లేని పాఠశాలలను సీజ్ చేయాలని దశలవారీగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు వీటిపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైన చర్య గత నెల రోజులుగా విద్యార్థుల సంఘాల జేఏసీ గా ఎమ్మిగనూరు పట్టణంలో విద్యాశాఖ నియమ నిబంధనలు పాటించని రవీంద్ర భారతి పాఠశాల, ముబారక్, శ్రీరామ, సెయింట్ జోసెఫ్, రవీంద్ర విద్యానికేతన్, స్టార్ కిడ్స్, శారద పాఠశాల, లిటిల్ ఫ్లవర్, శ్రీ చైతన్య, గ్రీన్ ల్యాండ్,లాంటి మరో 42 పాఠశాలలు పట్టణంలో కలవు ఈ పాఠశాలలో విద్యాశాఖ ప్రమాణాలు అయినా జీవో నెంబర్ మాస్ 1, జీవో నెంబర్ 74,పాఠశాలప్రారంభించడానికి పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాలకు సమర్పించిన ఏ ప్రమాణాలను కూడా పాటించట్లేదు అన్ని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ప్రతి సంవత్సరం బిల్డింగ్ కు సంబంధించిన మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు సంబంధించిన అప్రూవల్ సర్టిఫికెట్లను అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చేత ధృవీకరించి విద్యాశాఖకు సమర్పించాలి ఇవి ఏవి వారు అందజేయాలిఅదేవిధంగా ప్రతి సంవత్సరం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ శాఖ నుంచి సానిటేషన్ సర్టిఫికెట్లను విద్యాశాఖకు అందజేయాలి అవి అందజేయలేదు అన్ని అగ్నిమాపక శాఖ నుంచి భూమి నుంచి ఆరు మీటర్ల ఎత్తు కలిగిన ప్రతి పాఠశాల ఫైర్ సర్టిఫికెట్లను సమర్పించి అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలి ఇవి ఏవి చేయలేదు ప్రతి పాఠశాలలో డెడ్ బెడ్ టెట్ అర్హత సాధించిన ఉపాధ్యాయుల తోనే బోధన చేయించాలి. ఏ పాఠశాలలో కూడా అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు లేరు సుమారు 25 సంవత్సరాలు నుండి పాఠశాల నడుపుతున్న రేకుల




షెడ్ల లోనే పాఠశాలలు నడుపుతున్నారు పక్కా బిల్డింగులు కట్టుకోలేదు ప్రతి పాఠశాలలో వారు తీసుకుంటున్న ఫీజు స్ట్రక్చర్ ఫ్లెక్సీ వేసి అతికించి పెట్టాలని విద్యాశాఖ నిబంధన దీన్ని ఎవరూ పాటించట్లేదు పాఠశాలకు విద్యార్థులను పశువుల్లాగా ఆటోలో, కమర్షియల్ వెహికల్ లో తరలిస్తున్నారు మరియు ఈ స్కూల్ బస్ లో కూడా కేర్ టేకర్ కానీ క్లీనర్ ను కానీ నియమించడం లేదు

కొన్ని పాఠశాల ల యజమానులు పాఠశాల ఆవరణ లోనే నివాసం ఉంటున్నారు విద్యారుల పాఠ్యపుస్తకాలు అధిక రేట్లకు పాఠశాలలోనే అమ్ముతున్నారు పైన పేర్కొన్న అంశాలపై ప్రశ్నించిన విద్యార్థి సంఘాల పై మరియు అధికారులపై దురుసుగాప్రవర్తిస్తూ ,ప్రశ్నించిన వారిపై దుమారం లేపుతూ డిప్యూటీ డిఈఓ స్థాయి అధికారి అయిన మా అనుమతి తీసుకుని మా పాఠశాలల్లోకి రావాలి అని సెప్టెంబర్ 19వ తేదీన జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్ ఆదేశాల మేరకు పాఠశాలలపై విచారణ కమిటీగా వెళ్లిన డిప్యూటీ డిఈఓ వెంకటరమణారెడ్డి మాత్రమే పాఠశాలల్లోకి అనుమతించాలని ఇతర విద్యాశాఖ అధికారులు ఎవరూ పాఠశాలలకు రాకూడదని హుకుం జారీ చేయటం బాధాకరమని దీనితో స్వయంగా జిల్లా విద్యాశాఖ అధికారి కర్నూలు వారే ఆ పాఠశాల కు తనిఖీకి వెళ్లారు డిప్యూటీ డిఇఓ ప్రైవేటు పాఠశాలలకు యాజమాన్యాలు అనుమతించకపోవడం సిగ్గుచేటుగా భావిస్తూ విద్యార్థి సంఘాలుగా ఉద్యమం చేయడం జరిగింది తక్షణమే ఈ పాఠశాలలపై చర్యలు తీసుకుంటూ రేకుల షెడ్లలో పాఠశాల నిర్వహిస్తున్న వాటిని మరియు ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలపై చర్యలు తీసుకుని సీజ్ చేయాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రఫీ, నవీన్ ,అశోక్ ,కలం వీరేష్, నాయుడు, తదితరులు పాల్గొన్నారు

# దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేసినసబ్ కలెక్టర్

## బాధితులకు చెక్కును అందజేసిన తాసిల్దార్ చిరంజీవి

**మార్కాపురం సెప్టెంబర్ 22 నీలగిరి వార్త: ప్రతినిధి**

మార్కాపురం మండల పరిధిలోని రాయవరం గ్రామస్తులైన తమ్మిశెట్టి పెద్దన్న అనువారు మార్కాపూర్ పట్టణానికి చెందిన క్వారీ యజమానులు వేముల ప్రసాద్ అను వారి పలకల క్వారీ నందు రెండు సంవత్సరాల కాలం పాటు పనిచేసినందున వారికి రావలసిన కూలీ మొత్తం ను చెల్లించనందున బాధితులు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేయడంతో ఆ సమస్య పై స్పందించిన సబ్ కలెక్టర్ సాహదిత్ వెంకట త్రినాధ్ బాధితులకు రావలసిన సొమ్మును క్వారీ యజమానులు బాధితులకు అందజేయాలని ఆదేశించడంతో తాసిల్దార్ చిరంజీవి క్వారీ యాజమాన్యం వద్ద నుండి చెక్కు రూపేనా రెండు లక్షల పదివేల ఐదు వందల ఐదు రూపాయలను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా తమకు న్యాయం చేసిన సబ్ కలెక్టర్ సాహధిత్ వెంకట త్రివినాగ్ కు,తాసిల్దార్ చిరంజీవికి కృతజ్ఞతలు తెలిపిన తమ్మిశెట్టి పెద్దన్న కుటుంబ సభ్యులు.



# ప్రభుత్వం తక్షణమే ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ఏపీజీఈఏ ? రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు తక్షణమే 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) డిమాండ్ చేసింది. తాళ్లపూడి పీహెచ్‌సీ ఆవరణలో ఏపీజీఈఏ రాష్ట్ర పిలుపులో భాగంగా నిర్వహించిన “రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం” కార్యక్రమంలో ఈ డిమాండ్‌ను వెల్లడించారు.

?ఈ సందర్భంగా ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు పి. గిరిప్రసాద్ వర్మ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 15 పీఆర్సీలు ఇవ్వాల్సి ఉన్నా, కేవలం 11 పీఆర్సీలు మాత్రమే విడుదల చేయడం అన్యాయమని అన్నారు. కనీసం 12వ పీఆర్సీకి కూడా కమిషన్ నియమించకపోవడం ఆందోళనకరమని, ఈ విషయంలో ఏపీజీఈఏ ఉద్యోగుల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. అలాగే, ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ. 25 వేల కోట్లను వెంటనే విడుదల చేయడానికి తగిన కార్యాచరణ ప్రకటించాలని ఆయన కోరారు.ప్రధాన డిమాండ్లు:సచివాలయ ఉద్యోగులకు రక్షణ: సచివాలయ ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని జిల్లా ఉపాధ్యక్షుడు కె. వెంకటేశ్వరరావు కోరారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఏఎన్ఎంపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ బకాయిల చెల్లింపు: ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి వెంటనే చర్చలు జరపాలని జిల్లా సంయుక్త కార్యదర్శి దినేష్ కోరారు. పెండింగ్‌లో ఉన్న డి.ఏ. బకాయిలను విడుదల చేయాలని కోరుకొండ తాలూకా శాఖ కార్యదర్శి భగవాన్ దాస్ డిమాండ్ చేశారు. ఇతర డిమాండ్లు:?ఆర్టీసీ ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌ను అమలు చేయాలి.ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.వైద్య, ఆరోగ్య రంగాల ఉద్యోగులకు చెల్లించాల్సిన అలవెన్సులు వెంటనే విడుదల చేసి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి.ఈ కార్యక్రమంలో ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్. సూర్యనారాయణ రూపొందించిన పీఆర్సీ విధానం, ఏపీజీఈఏ వైఖరి, అలాగే ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 25 వేల కోట్ల చెల్లింపుల గురించిన వీడియోలను ప్రదర్శించారు. సమావేశానికి కొవ్వూరు తాలూకా శాఖ ఉపాధ్యక్షులు అధ్యక్షత వహించగా, సీనియర్ నాయకులు మల్ల వెంకటేశ్వరరావు సంధానకర్తగా వ్యవహరించారు. సమావేశం అనంతరం కొవ్వూరు తాలూకా శాఖ నాయకులు ఎం. కృపావరం వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కర్నూలు లో హైకోర్టు ఏర్పాటు చేయాలి లాయర్ల దీక్ష కు ఎమ్మార్పీఎస్ సంఘీభావం

**నీలాగిరివార్త:సెప్టెంబర్ 22**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్వపు రాజధాని కర్నూలు లో హైకోర్టు ఏర్పాటు చేయలన్న డిమాండ్ తో న్యాయవాదుల నిరవధిక నిరాహార దీక్ష కు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మిగనూరు , మంత్రాలయం నియోజకవర్గ కమిటీ నాయకులు సంఘీబావం తెలిపి న్యాయవాదులకు మద్దతు తెలిపారు .

కర్నూలు నగరం శ్రీ కృష్ణ దేవరాయల కూడలి నందు ఆంధ్రప్రదేశ్ శాశ్వత హైకోర్టు ను కర్నూలు లో ఏర్పాటు చేయాలన్న డిమాండ్ తో హైకోర్టు సాధన సమితి పేరుతో కర్నూలు జిల్లా న్యాయవాదులు చేస్తున్న దీక్షకు కు మద్దతు పలికారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాడు హైదరాబాదులో హైకోర్టు ఉండటం విభజిత ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు అమరావతి లో తాత్కాలిక హైకోర్టు ఉండటం వలన 1937 నాటి శ్రీభాగ్ ఒప్పందానికి విరుద్ధంగా ఇతర సుదూర ప్రాంతాల్లో హైకోర్టు ఉండటం వలన కర్నూలు జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని , దాని ప్రతి ఫలంగా నాటి పాలకులు చేసిన అన్యాయమే నేటి పాలకులు కూడా చేయడం వలన రాయలసీమ ప్రాంత ప్రజానికాన్ని అవమానించడమే అని వారు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో హైకోర్టు సాధన సమితి న్యాయవాదులు ఆర్ నరసింహులు , కె నాగరాజు , వి కృష్ణ మూర్తి , రాజేంద్రప్రసాద్ ఎమ్మిగనూరు , మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య మాదిగ , ముగతి ప్రతాప్ కుమార్ మాదిగ , పందికోన ఈరన్న , పూలచింత పెద్దయ్య మాదిగ , మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ కొట్టాల దేవన్న మాదిగ , కో కన్వీనర్ జయన్న మాదిగ , నందవరం మండలం ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇబ్రహీం పురం రాజు మాదిగ , మండల ఉపాధ్యక్షులు జి అజయ్ మాదిగ , ఎమ్మిగనూరు మండలం ఉపాధ్యక్షులు బనవాసి ప్రేమ్ రాజు మాదిగ , పెసలదిన్నె శ్యామ్ సుందర్ , కందనాతి శేఖర్ , సాతనూర్ యెహాను తదితరులు పాల్గొన్నారు .




# జనసేన టిడిపి వివాదం పరిష్కారం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

ఔను..ఆ రెండు పార్టీలు కలిసాయి. కథ సుఖాంతం. కలిసిమెలిసి ఉందాం. అంట్లు చేతులు కలుపుకున్నారు.జనసేన టిడిపి వివాదం పరిష్కారం మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో సమస్య పరిష్కారం జరిగింది.నిన్నటి మొన్నటి వరకు ఉప్పు నిప్పులా ఉన్న ఆ రెండు పార్టీల నాయకులు ఒకచోట కలిసి పార్టీలో జరిగిన సంఘటనపై మాట్లాడుకున్నారు దీనికి వేదికగా రాజమండ్రి లోని జనసేన కార్యాలయం నిలిచింది. ఈ కార్యాలయంలో జనసేన తరఫున మంత్రి కందుల దుర్గేష్,టిడిపి తరఫున కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తమతమ అనుచరులతో కలిసి కూర్చుని మాట్లాడుకున్నారు. ముందు రెండు పార్టీల్లో ఇటువంటి సంఘటన జరగకూడదని నచ్చచెప్పుకున్నారు. దీంతో ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు చాగల్ల మండలం అధ్యక్షులు ఉప్పులూరు చిరంజీవి తాళ్లపూడి మండల అధ్యక్షుడు గంట కృష్ణ మద్దూరి సర్పంచి ఉప్పులూరి బాబ్జి ప్రధానకార్యదర్శి మైగాపుల బాలకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గంగు మల్ల స్వామి, కొప్పాక విజయ్ కుమార్ పెరుగు సాంబశివ రావు తేజ చౌటుపల్లి శివ, ప్రభాతే చంద్ర, డి ప్రసాద్ జనసేన నాయకులు పాల్గొన్నారు



## రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ల ను ఆదేశించారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం డా. బి.ఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి పలు సూచనలు జారీ చేశారు.దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలతో పాటు రేడియల్ రోడ్ల నిర్మాణంపై అధికారులకు పలు సూచనలు చేసారు . హైదరాబాద్–శ్రీశైలం హైవే లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం నుంచి వీలైనంత త్వరగా అనుమతులు తీసుకోవాలని,భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, అక్టోబరు నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ,జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని, జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లా వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..



## జీఎస్టీ తగ్గింపుతో భారీగా తగ్గిన ధరలు

### సామాన్యులకు భారీ ఊరట

### బీజేవైఎం మండల అధ్యక్షులు దగ్గుల శ్రీహరిగౌడ్.

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



జీఎస్టీ 2.0 కొత్త రేట్ల స్లాబ్ సంస్కరణలతో సామాన్యులకు భారీ ఊరట లభించిందని బీజేవైఎం మండల అధ్యక్షులు దగ్గుల శ్రీహరిగౌడ్ అన్నారు. పన్ను తగ్గడంతో గృహోపకరణాలు, వాహనాలు, రోజువారీ వినియోగ వస్తువులు చవకగా మారాయి. ముందుగా 28 శాతం పన్ను చెల్లించాల్సి వచ్చిన టీవీలు, ఎయిర్ కండిషనర్లు, ఫ్రిజ్‌లు, డిష్‌వాషర్లు ఇప్పుడు 18 శాతం జీఎస్టీ కిందకు రావడంతో వేలల్లో నుంచి లక్షల్లో వరకు ధరలు తగ్గాయి. వాషింగ్ మెషీన్‌లపై కూడా గణనీయమైన తగ్గింపు వచ్చింది.

రోజువారీ వినియోగ వస్తువుల్లో సబ్బులు, టూత్‌పేస్ట్, టూత్ బ్రష్, షేవింగ్ క్రీమ్, టాల్కం పౌడర్ వంటి వాటి పన్ను 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడంతో కుటుంబ ఖర్చుల్లో తేడా కనిపిస్తోంది. అలాగే పెరుగులు, పనీర్, కచప్ , జామ్, రొట్టెలు, ఖాఖ్రా వంటి అనేక ఆహార పదార్థాలు 0% లేదా 5% జీఎస్టీ కిందకు రావడంతో మరింత చవకగా లభిస్తున్నాయి. దుస్తుల విషయంలో కూడా ఊరట లభించింది. రూ.2,500 లోపు బట్టలకు పన్ను 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గింది. రూ.1,000 లోపు ఫుట్‌వేర్ పైనా పన్ను తగ్గడంతో ఫ్యామిలీ షాపింగ్ ఖర్చులు తగ్గి మధ్యతరగతి కుటుంబానికి భారీగా డబ్బులు ఆదా అవుతాయి. వాహనాల విభాగంలోనూ పెద్ద పెద్ద తగ్గింపులు చోటు చేసుకున్నాయి. చిన్న కార్లు, బైక్‌లపై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గడంతో వాటి ధరలు రూ.1%–%1.5 లక్షల వరకు తగ్గాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై పన్ను 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడంతో వాటి డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లపై కూడా పన్ను తగ్గడంతో విద్యార్థులు, ఉద్యోగులకు లాభం కలుగుతోంది.జీఎస్టీ 2.0 వల్ల టీవీ నుంచి టూత్‌పేస్ట్ వరకు , కారు నుంచి కంప్యూటర్ వరకు అనేక వస్తువులు చవకగా లభిస్తున్నాయి. ఈ మార్పులు ప్రతి కుటుంబ బడ్జెట్‌పై నేరుగా ఊరట కలిగిస్తున్నాయన్నారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనునిత్యం పేద ప్రజలకు ఎలా మేలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారన్నారు.

## అహ్మద్‌గూడా డబుల్ బెడ్‌రూమ్ (డిగ్నిటీ హౌసింగ్ కాలనీ) కో-ఆపరేటివ్ సొసైటీ ఫేజ్ 2 లో ముగిసిన ఎన్నికలు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**



అహ్మద్‌గూడా, సెప్టెంబర్ 22, 2025: అహ్మద్‌గూడాలోని డబుల్ బెడ్‌రూమ్ (డిగ్నిటీ హౌసింగ్ కాలనీ) కో-ఆపరేటివ్ సొసైటీ ఫేజ్ 2 లో జరిగిన ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా ముగిసాయి. ఈ ఎన్నికలలో 30వ బ్లాక్ డైరెక్టర్లగా షాహిదా బేగం, ఎం.స్వప్న, కె.లత, పి.రేణుక గెలుపొందారు.ఛైర్మన్ గా టి. మేరీ, వైస్ చైర్మన్ గా ఆర్.సీత, జంగిలి సువర్ణ కార్యదర్శిగా ,సంయుక్త కార్యదర్శిగా జి.మమత, కె.సంతోషి క్యాషియర్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన సభ్యులు మాట్లాడుతూ బ్లాక్ లో ప్రతి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని,ముఖ్యంగా 9వ ఫ్లోర్ మీద పెచ్చులు ఊడే సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, మేము ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ప్రతి లబ్ధిదారుడికి అందుబాటులో ఉంటూ ఎలాంటి అవినీతికి పాల్గొనకుండా జవాబుదారీ పాలన చేస్తామని అన్నారు.

## డాక్టర్ల నిర్లక్ష్యం. .. నిండు గర్భిణీ మృతి

### - ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు

**తాండూరు, సెప్టెంబర్ 22 :**



డాక్టర్ల నిర్లక్ష్యంతో నిండు గర్భిణీ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. కొడంగల్ మండలం రావులపల్లి గ్రామానికి చెందిన అఖిల (21)రెండవ డెలివరీ కోసం ఆదివారం రాత్రి తాండూర్ ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రిలో చేరారు. డాక్టర్ల నిర్లక్ష్యంతో అఖిల (21) చికిత్స పొందుతూ మృతి చెందింది. డెలివరీ కోసం ఆసుపత్రిలో చేరిన గర్భిణీ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. వైద్యులను నిలదీశారు. యాలాల పోలీసులు రంగప్రవేశం అయ్యారు.వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే గర్భిణీ మృతి చెందింది అంటూ కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదురుగా బైఠాయించి నిరసనకు దిగారు. నిర్లక్ష్యంతో గర్భిణీ మృతికి కారకులైన వైద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నవరాత్రి ఉత్సవల్లో జెడ్పి మాజీ చైర్పర్సన్ సునీతారెడ్డి

**తాండూరు, సెప్టెంబర్ 22 :**

తాండూరులో జరిగిన నవరాత్రి ఉత్సవల్లో జిల్లా జెడ్పి మాజీ ఛైర్పర్సన్ సునీతారెడ్డి మహేందర్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. తాండూరు పట్టణంలోని నగరేశ్వర దేవాలయం లో ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు కొట్రిక నాగ లక్ష్మి, కార్యదర్శి మంకాల్ స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించుకున్న పూజా కార్యక్రమం లో సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,నగరేశ్వరా దేవాలయం ఛైర్మన్ దాదాపురం సతీష్,మాజీ మున్సిపల్ చైర్మన్ తాటికొండ స్వప్న పరిమల్ గుప్తా,మాజీ మున్సిపల్ చైర్మన్ కొట్రిక విజయ లక్ష్మి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అలంపల్లి శ్రీనివాస్,సంఘ సభ్యులు కట్కమ్ వీరేందర్, బిర్కెట్ రఘు, సంకేత్ , పునీత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమంలో 158 సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 158 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ మంగీ లాల్, లకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు. అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సమస్య లు,ఆసరా పెన్షన్ లకు సంబంధించి పిర్యాదు లు వచ్చాయన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



## నవాబు పెట్ మండలంలో కాంగ్రెస్ బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీ లో చేరికలు

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



పార్టీ మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అధ్యక్షులు భరత్ రెడ్డి. మాజీ మినిస్టర్, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ బీజేపీ నుండి బిఆర్ఎస్ పార్టీ లో చేరిన నాయకులు అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ తోనే అని ప్రస్తుతం ప్రభుత్వం పనులు ఏలాంటి అభివృద్ధిని నోచుకోలేవని తెలంగాణలో వ్యవస్థ మొత్తం దెబ్బతింది ప్రభుత్వం పై వ్యతిరేకత ప్రజల్లో ఏర్పడిందని అలాంటి పార్టీ లో ఉండకూడదని నిర్ణయం తీసుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది, సబితమ్మ సమక్షంలో మీనాపల్లి కృష్ణా రెడ్డి మాజీ సర్పచ్ నాగిరెడ్డి పల్లి గ్రామం వారి అనూచారులతో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లో చెరడం జరిగింది మూలమాడ మాజీ ఉప్పు సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ వారి అనుచరులతో బిఆర్ఎస్ పార్టీ లో చరడం జరిగేంది కేశపల్లి గ్రామం నుండి మహిపాల్ రెడ్డి వారి అనుచరులతో బీజేపీ నుండి బిఆర్ఎస్ చెరడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల కార్యవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్మామిడి మాజీ ఎంపీటీసీ వడ్ల పురోషోత్తం చారి, జనరల్ సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి పార్టీ ఇంచార్జ్ ముకుంద రెడ్డి సుభాన్ రెడ్డి సుధాకర్ రెడ్డి మండల కార్యవర్గం తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా హెూంగార్డులకు ఉలెన్ జాకెట్లు, రెయిన్‌కోట్లు అందజేత

### - జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ డీజీపీ కార్యాలయం నుంచి అందిన ఉలెన్ జాకెట్లు, రెయిన్‌కోట్లను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్. ఈరోజు తన కార్యాలయంలో హెూంగార్డులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో హెూంగార్డులు అంతర్భాగమని, నిరంతరం పోలీసులతో భుజం భుజం కలిపి సేవలందిస్తున్నారని అన్నారు. వర్షం, చలి వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా హెూంగార్డులు తమ విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ జాకెట్లు, రెయిన్‌కోట్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. హెూంగార్డులు క్లిష్టమైన బందోబస్తు విధులు, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, వివిధ సందర్భాలలో పోలీసులకు కీలకమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని ఎస్పీ ప్రశంసించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లోనూ వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని, ట్రాఫిక్ నియంత్రణ, పండుగలు, ఎన్నికల సమయంలో నిరంతరాయంగా తమ సేవలు అందిస్తున్నారని కొనియాడారు.

హెూంగార్డులు ఎటువంటి సమస్యలు ఎదురైనా నేరుగా తనని సంప్రదించవచ్చని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్పీ హామీ ఇచ్చారు. హెూంగార్డుల సంక్షేమానికి పోలీసులు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఆర్ఐ డేవిడ్, తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ చంద్ పాషాతో పాటు పలువురు హెూంగార్డుల సిబ్బంది పాల్గొన్నారు.



## సాంకేత్ నగర్ కాలనీ వెళ్లే రోడ్డులో ఇరువైపుల చెట్లతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా సాకేత్ నగర్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా కరెంట్ వార్ల కు చెట్లు తగులుతున్నాయి కరెంట్ స్తంభాలకు పిచ్చి మొక్కలు చుట్టుకోవడం వల్ల రాత్రిపూట లైట్ వెలుతురు రోడ్డుపై కనబడడం లేదు పేరుకుపోయిన చెత్తాచెదారం మున్సిపల్ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కాలనీ వాసులు కోరుచున్నారు.



## ప్రథమ వర్ధంతి

**హయత్ నగర్ నీలగిరి వార్త :**



శివగౌనీ శంకునాథ్ గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్న లింగ వరప్రసాద్ గౌడ్ వదినమ్మ హయత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శివ గౌని అంజలి గౌడ్ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా కుటుంబ సమేతంగా నివాళులు అర్పించారు.

## మహిళా హత్య కేసులో నిధితుడు రిమాండ్

**తాండూరు, సెప్టెంబర్ 22 :**

మహిళా హత్య కేసులో నిధితుడిని తాండూరుపోలీసులుఅరెస్టు రిమాండ్ కు తరలించారు. పిచ్చకుంట్ల పద్మమ్మ(40 )మల్లప్ప మడిగా వద్ద పంది మాంసము వ్యాపారం చేస్తుండగా తాండూరు మండలం చింతామణి పట్నం గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల వెంకటి ఏ వెంకటయ్య ఆదివారం మధ్యాహ్నం వరుసకు మేనత్త అయిన పిచ్చకుంట్ల పద్మమ్మ ను పాత కక్షలను మనసులో ఉంచుకొని తన వెంట తెచ్చుకున్న గొడ్డలితో ఆమె తల, శరీర ఇతర భాగాలపై దాడి చేసి, ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడు , నల్లపూసల దండలను దొంగిలించుకుని పారిపోయినాడు. అక్కడే ఉన్న కొంతమంది రక్త గాయాలతో ఉన్న పద్మమ్మను తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టరు పరీక్ష చేసి చనిపోయినట్లుగా నిర్ధారించాడు. మృతురాలు పద్మమ్మ పెద్దకొడుకు పిచ్చకుంట్ల వెంకటేష్ పిర్యాదు మేరకు తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్లో నేరస్తుడు పిచ్చకుంట్ల వెంకటి పైన హత్య దొంగతనం నేరం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం నేరస్థుని అరెస్టు చేసి అయన వద్ద ఇనుప గొడ్డలి, టీవీఎస్ మోటార్ సైకిల్, 3 తులాల బంగారు పుస్తేల తాడు , 1.2 తులాల బంగారు నల్లపూసల దండ స్వాధీనం చేసుకోవడం జరిగిందని పట్టణ సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.



# ఇందిరా భవన్ కార్మికులకు వరం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం

## - ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలోని 25 లక్షల మంది బిల్డింగ్,అదర్ కన్స్ట్రక్షన్ బోర్డులో నమోదైన కార్మికుల కొరకు పెంచిన ఎక్స్గ్రేషియా పట్ల హర్షం వ్యక్తం చేశారు ఐ ఎన్ టి యు సి నేతలు. సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన ఐ ఎన్ టి యు సి కార్మికుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వనంతగా బిల్డింగ్ వర్కర్స్ కోసం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్,డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,మిగతా మంత్రి వర్గంతో కలిసి కార్మికుల పట్ల తీసుకున్న నిర్ణయానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బిల్డింగ్ వర్కర్స్ కోసం గత 2011లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డును ఆరంభించి ఆరోజు, కార్మికులకు యాక్సిడెంట్ ఎక్స్గ్రేషియా రెండు లక్షలు,నార్మల్ డెత్ ఎక్స్గ్రేషియా 60 వేల రూపాయలుగా ఆరంభించటం జరిగినది,గర్భిణీ స్త్రీలకు,అంగవైకల్య కార్మిక కుటుంబాలకు,విద్యార్థులకు ఈ స్కీం ద్వారా లబ్ధి చేకూరుతుందని, ఇటీవల మంత్రివర్గ సమావేశంలో అట్టి ఎక్స్గ్రేషియాను ఆరు లక్షల నుండి పది లక్షలకు పెంచడం,లక్ష 30 వేల నుండి రెండు లక్షలకు పెంచటం హర్షించదగ్గ విషయమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న 30,000 మంది కార్మికుల సంబంధించిన పెండింగ్ కేసులను పరిష్కరించుటకు గాను కార్మికులకు ఇవ్వవలసిన బెనిఫిట్స్ జాప్యం లేకుండా అందించడం గాను,ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల ఐ ఎన్ టి యు సి అనుబంధ యూనియన్ తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నుండి హర్షం వ్యక్తం చేస్తున్నట్లు యరగాని నాగన్న గౌడ్ తెలిపినారు. ఇటీవల ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన అనేక కంపెనీలలో ఐ ఎన్ టి యు సి గుర్తింపు



ఎన్నికల్లో విజయం సాధించటలో భాగంగా కుక్కడం విశాఖ వి బోర్డు కంపెనీలో జరిగిన గుర్తింపు ఎన్నికల్లో విజయం పొందిన కార్మికులు యూనియన్ గౌరవ అధ్యక్షుడు నాగన్న గౌడ్ ను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య,బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు చిట్యాల అమర్నాథ్ రెడ్డి,మండల అధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కంటి,రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు సలిగంటి జానయ్య,మాజీ కౌన్సిలర్ చింతకాయల రాము, ఎస్ డబ్ల్యూ సి యూనియన్ అధ్యక్షుడు కందుల వెంకన్న,పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శీలం వీరయ్య,విశాఖ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూకపంగు నాగయ్య,సోమ వెంకన్న,పోలగాని శ్రీనివాస్,కందుల శీను, కృష్ణారెడ్డి,శేఖర్ రెడ్డి,విక్రమ్, అఫ్జల్, సంజీవరెడ్డి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసి ని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

## - బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి జరిగింది

## మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్

**గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 22:**

అభివృద్ధి విషయం పై బిఆర్ఎస్ మాజీ జడ్పీటీసి కర్నాటి వెంకటేశం ని విమర్శించే స్థాయి స్థానిక కాంగ్రెస్ మండల నాయకులకు లేదని మాజీ వైస్ ఎంపీపీ బిఆర్ఎస్ నాయకులు అవ్వారి శ్రీనివాస్ హెచ్చరించారు.మండల కేంద్రం లో బిఆర్ఎస్ నాయకులతో కలసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల ప్రజల చిరకాల కోరిక అయినా గట్టుపల్ నుమండలం గా ఏర్పాటు చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప! కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మండలాన్ని అభివృద్ధి చేసింది ఏమీ లేదని అన్నారు. స్థానిక మండల కేంద్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సిసి రోడ్లను ఏర్పాటు నిర్మించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేవని కాంగ్రెస్ నాయకులకు తెలియడం లేదా అని ఎద్దేవ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% ఇప్పటివరకు చేసిన అభివృద్ధికి పొంతనే లేదని అన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్ నిర్మించేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే భూ సేకరణ జరిగిందని, భూ సేకరణ కోసం స్థానిక జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం ఎంతగానో కృషి చేశారని వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గంజి కృష్ణయ్య,పున్న కిషోర్, జెల్లా అంజయ్య,తీరందాసు ఆనంద్, చేరుపల్లి కృష్ణ,దోర్నాల అమరెందర్, కర్నాటి శ్రీను, కర్నాటి వెంకటేశం, జూలూరి పురుషోత్తం,అందె రాము,చేరుపల్లి నగేష్, వినోద్,దోర్నాల బాలకృష్ణ, గుర్రంయదయ్య పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు



# ఉచిత ఇసుక హామీని అమలు చేయాలి

## - సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

**మార్కాపురం, సెప్టెంబర్ 22,నీలగిరివార్త: ప్రతినిధి**

మార్కాపురం పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు ఉచితంగా ఇసుకను లారీల ద్వారా తెచ్చుకునే స్వేచ్ఛను వెంటనే కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలు అందించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఉచిత ఇసుక హామీని అమలు చేయకుండా విస్మరించడం బాధాకరం. మార్కాపురం ప్రాంతంలోని లారీ యజమానులు టన్నుకు రూ.800కే ఇసుకను సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, అధికారుల మద్దతుతో కొందరు దొంగ మాఫియాలు టర్బోల ద్వారానే ఇసుకను డంపింగ్ యార్డులో నిల్వ చేసి టన్నుకు రూ.1300%–%1400 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని" ఆరోపించారు.ఇసుక సరఫరా పై ఆంక్షలు విధించి, లారీ యజమానులపై కేసులు పెట్టడం, అపరాధ రుసుములు విధించడం వల్ల భవన నిర్మాణ రంగం పూర్తిగా కుదేలైందన్నారు. ఫలితంగా వందలాది బిల్డింగ్ కార్మికులు నిరుద్యోగంలోకి జారారని, వారి జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిందని తెలిపారు. ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలని,లారీ యజమానులకు ఇసుక సరఫరా చేయడంలో ఆంక్షలు తొలగించాలని,భవన నిర్మాణ రంగాన్ని పరిరక్షించాలని,కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు.ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, ఉద్యమాన్ని జిల్లా స్థాయికి విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు డి. సోమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ బాలనాగయ్య, సీఐటీయూ పట్టణ కన్వీనర్ పి. రూబెన్, జి. రాజశేఖర్ రెడ్డి, ఎస్.కె. మహబూబ్బాషా, జి. చెన్నకేశవులు, కె. నాగేష్ తదితరులు పాల్గొన్నారు.




# బ్రహ్మంగారి దేవాలయంలో లలిత అమ్మవారి పంచలోహ ఉత్సవ విగ్రహం

**దేవరకొండ నీలగిరి వార్త**



బ్రహ్మంగారి దేవాలయంలో శ్రీ లలితా అమ్మవారి పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని సోమవారం శ్రీ లలితా మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవరాత్రులలో భాగంగా శ్రీ గోవిందమ్మ సమేత వీర బ్రహ్మంగారి స్వామి దేవాలయంలో శ్రీ లలితా అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని మహిళ భక్తుల ఆర్థిక సహాయంతో దేవాలయంలో ఏర్పాటు చేశారు. ఉదయం అమ్మవారి విగ్రహాన్ని దేవాలయానికి తోడుకొని రావడానికి మహిళలు భజనలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చారు ఈ సందర్భంగా కైలాస గంగాజలంతో , పంచామృత అభిషేకాలతో, కుంకుమ పూజలతో అమ్మవారికి వడిబియ్యం మరియు లలితా పారాయణం నిర్వహించి భక్తులకు మధ్యాహ్నం భోజన ప్రసాదాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు చేపూరి పూర్ణాచార్యులు వారి శిష్య బృందం తోపాటు మూవర శ్రీదేవి, మోర జయశ్రీ, కే .రూప, సిహెచ్ కావ్య, నాగమణి ,రాణీ, పద్మా, స్వరూప ,స్రవంతి, చంద్రకళ, రజిత ,స్వప్న, లావణ్య, సంతోష్ ,ప్రవీణ్ ,తదితరులు పాల్గొనగా శ్రీ లలితా మహిళా ఉత్సవ కమిటీ భక్తులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం

## - 37,500 రూపాయల చెక్ అందజేసిన

## మహమ్మద్ అజీజ్ పాషా,సమ్మట సుబ్బరాజు

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

37,500 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టి పి సి సి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎండి. అజీజ్ పాషా,మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు కలిసి కోల శ్రీనివాస్ గౌడ్,కోల సాయికుమార్ కు సోమవారం మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

ఈ సందర్భంగా మహ్మద్ అజీజ్ పాషా,సమ్మట సుబ్బరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనలో రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ రెడ్డి చొరవతో రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతూ, ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు అత్యధికంగా బిల్లులు మంజూరు చేస్తున్న ఘనత మంత్రి ఉత్తమ్ కి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య,మాజీ ఉపసర్పంచ్ కోల మట్టయ్య,నందిగామ సైదులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బొడ్డు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# జయ స్కూల్ నందు బతుకమ్మ సంబరాలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని నెహ్రు నగర్ లో గల జయ స్కూల్ నందు బతుకమ్మ పండుగ సంబరాలను సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి వాటి ముందు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.. ఈ కార్యక్రమంలో వారితోపాటు జయ స్కూల్ కి చెందిన పలువురు మహిళా టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము బతుకమ్మ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మన సంస్కృతి సంప్రదాయాలకు జయ స్కూల్ పెద్దపేట వేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు పాల్గొన్నారు.



# దసరా గాంధీ జయంతి రోజున మటన్ చికెన్ దుకాణాలు తెరిస్తే చర్యలు

**దేవరకొండ నీలగిరి వార్త**

విజయదశమి వచ్చేనెల అక్టోబర్ 2 వస్తున్నందున ఆరోజు మహాత్మ గాంధీ జయంతి పురస్కరించుకొని మాంసం దుకాణాలను తెరవద్దని ఒకవేళ తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దేవరకొండ శానిటరీ ఇన్స్పెక్టర్ సురగి శంకర్ గౌడ్, పర్యావరణ అధికారి శక్రు నాయక్ అన్నారు. సోమవారం మటన్ చికెన్ దుకాణాల యజమానులతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ ఉన్నందున కొంత ఇబ్బంది కలిగిన వ్యాపారులు బహిరంగంగా మటన్ చికెన్ దుకాణాలను ఏర్పాటు చేయవద్దని తెలిపారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా పాల్పడిన దుకాణాలు తెరిచిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తే జవానుల ఇన్చార్జి శరత్, మునిసిపల్ సిబ్బంది రవి , గుత్తే జవాన్లు రాములు, వెంకటయ్య ,డ్రైవర్ బొడ్డుపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# గోగువారిగూడెంలో అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రులు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 22**

నల్గొండ జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన దుర్గాదేవి ఆలయంను గోగు వారి గూడెం గ్రామస్తులు, దాతల సహకారంతో అతి పెద్ద దుర్గా ఆలయాన్ని నిర్మించారు. గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మను ప్రతి ఏటా అంగరంగ వైభవంగా కులమత బేధాలు లేకుండా నవరాత్రులు అమ్మవారికి నిష్టతో దీక్షలు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు పూజలు చేస్తారు. ఆ చల్లని తల్లి దీవెనలు గ్రామ ప్రజలందరి మీద ఉండి, పాడిపంటలు చక్కగా పండాలని గ్రామంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని దుర్గావా దేవిని వేడుకుంటారు. అమ్మవారి నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది



# 75 మొక్కలు నాటి భారత ప్రధాని నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు

## నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని 75 మొక్కలు

**దేవరకొండ నీలగిరి వార్త**

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినం పురస్కరించుకొని సముద్రాల మారయ్య మనెమ్మల సేవా సమితి , లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో సోమవారం 75 మొక్కలను లయన్ ఐ హాస్పిటల్ చైర్మన్ లయన్ సముద్రాల ధనంజయ ఆర్థిక సహాయంతో నాటారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి లయన్ సముద్రాల ధనంజయ మాట్లాడుతూ ధనుంజయ ప్రస్తుతం అమెరికాలో ఉన్నప్పటికీ వారి సేవా సమితి ద్వారా నరేంద్ర మోడీ జన్మదినం జరపాలని, మొక్కల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి. లయన్ వనం శ్రీనివాసులు, దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ లయన్ ఎస్.రాము చౌహాన్ ,లయన్ ఎం. నారాయణ సింగ్ , చిలుకూరి కాశీనాథ్ ,ఆప్తమాలిస్టు హరి, మునిని అంజన్, తదితరులు పాల్గొన్నారు.



# తండ్రి మరణం కూతురు తలకొరివి

**మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 23**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో తండ్రికి తలకొరివి తెచ్చిన కూతురు మండల పరిధిలోని పోలుమల్ల గ్రామం లో సారగుండ్ల ఎల్లయ్య 42 సంవత్సరాలు గుండెపోటుతో మరణించాడు అతనికి భార్య మహబూబా ఇద్దరు కూతుళ్లు పెద్ద కూతురు శైలజ 20 సంవత్సరాలు బీటెక్ చదువుతున్నది రెండవ కూతురు పల్లవి 18 సంవత్సరాలు డిగ్రీ చదువుతున్నది గత 20 సంవత్సరాలుగా బ్రతుకు తెరువు కోసం హైదరాబాదులో ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఎల్లయ్య కు తండ్రి ముత్తయ్య 80 సంవత్సరాల వయస్సులో ఉన్నాడు పోలుమల్ల గ్రామంలో ఒక చిన్న రేకుల ఇల్లు ఉన్నది ఎలాంటి ఆస్తిపాస్తులు లేని నిరుపేద కుటుంబానికి ఎల్లయ్య పెద్దదిక్కుగా కుటుంబాన్ని పోషిస్తున్నాడు అతని మరణంతో భార్య కూతుళ్లు అనాధలైనా రు కావున జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే స్పందించి పిల్లలకు చదువుల కోసం మరియు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం చేయాలని కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# కలశ స్థాపనతో ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో కలశ స్థాపనతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ శ్రీ సత్యసాంబశివుడు, శ్రీ సంతోషిమాత, శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ సంతాన నాగదేవత శ్రీ మానసా దేవి అమ్మవారి మూలమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తెనాలికి చెందిన అన్నలూరు శ్రీహరిబాబు శిష్య బృందం ఆధ్వర్యంలో సంతోషిమాతను బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రణవ పతాకావిష్కరణ,కలశ స్థాపన, మండప ఆరాధన, గణపతి పూజ, కంకనధారణ, దీక్షా వస్త్రధారణ , శ్రీ చక్ర కుంకుమార్చన పూజలు నిర్వహించారు. చండీ హెూమం,రుద్ర హెూమం, లలిత హెూమం తో పాటు సామూహికంగా సౌందర్యలహరి, శివానంద లహరి పారాయణం నిర్వహించారు. బ్రాహ్మణ ముత్తయిదువకు సుహాసిని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు బేలిదే అశోకు పబ్బా ప్రకాశరావు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, తాళ్ళపల్లి రామయ్య,దేవరశెట్టి సోమయ్య మహంకాళి ఉపేందర్, ముదిరెడ్డి లింగారెడ్డి , దేవర శెట్టి శ్రీకాంత్,గోపారపు రాజు, నూక ముత్యాలమ్మ, బ్రాహ్మండ్లపల్లి నాగమణి, బ్రాహ్మండ్లపల్లి శోభ, కక్కిరేణి పద్మ,గాయం శ్రీదేవి, కర్నాటి సూర్యకళ, ముదిరెడ్డి ప్రభావతి,బోనగిరి నాగలక్ష్మి, మహంకాళి కవిత,కంచర్ల లీల,ఓరుగంటి కనకరత్నం, తెడ్ల పల్లవి, బచ్చు నీరజ,పెంద్యాల సంయుక్త,లకుమారపు పద్మజ ,అర్చకులు అశోక్ మిశ్రా, రాఘవ చార్యులు,వంశీ శర్మ దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# మాజీ డీఎస్పీ నళిని ఇష్యూ పై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

## సీఎంఆదేశాలతో మాజీ డీఎస్పీని కల్సినజిల్లాకలక్టర్ హనుమంతరావు

## ఎలాంటి సాయం కావాలన్నా ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ!

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

మాజీ డీఎస్పీ నళిని తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నళిని ఇష్యూ పై స్పందించారు.యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును నళిని ఇంటికి పంపించారు. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీఎస్పీని కలిశారు యాదాద్రి భువనగిరి జిల్లా కలక్టర్ హనుమంతరావు.నళినిని కలక్టర్ కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సాయం కావాలన్నా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు కలక్టర్ ఆమెకు వివరించారు. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామన్న సీఎం సందేశాన్ని నళినికి తెలియజేశారు కలక్టర్ హనుమంతరావు.

కాగా నిన్న సోషల్ మీడియా పోస్టులో నళిని ఇలా రాసుకొచ్చారు. ఒక అధికారిణిగా,ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా,ఆయుర్వేద ఆరోగ్య సేవికగా,ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది. ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడు(త్రీ) రోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది (8)ఏండ్ల క్రితం సోకిన రుమాటైడ్ ఆర్థరైటిస్ అనే విలక్షణ కీళ్ల జబ్బు గత రెండు నెలలుగా టైఫాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి. తట్టుకోలేక పోతున్నాను అంటూ తన బాధను వెల్లడించింది.



# అంగరంగ వైభవంగా దేవిశరన్నవరాత్రులు ప్రారంభం బాలా త్రిపుర సుందరి

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కొండమల్లేపల్లి పట్టణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కొండమల్లేపల్లి మండల కేంద్రం దుర్గానగర్ కాలనీ శ్రీ ఆంజనేయ స్వామి దుర్గామాత దేవాలయంలో అంగరంగ వైభవంగా దుర్గామాతను మండపంలో కొలువు తీర్చగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఘంటసాల శివప్రసాద్ శర్మ, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్ కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని, అందరి అందరిని చల్లగా చూడాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని కోరారు. తొమ్మిది రోజుల పాటు మండపంలో ప్రత్యేక పూజలు ప్రతిరోజు ఒక్కో అవతారంలో మాత దర్శనం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్ భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుల కోడిదల వెంకటయ్య, కుమ్మరి శాలివాహన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తోటపల్లి కిరణ్, నారాయణరెడ్డి, వస్కులశ్రీను, తోటపల్లి కృష్ణ,భూతరాజు సత్తయ్య స్వామి,తోటపల్లి శ్రీనివాస్,భూతరాజు ఆంజనేయులు,వస్కులవెంకటేష్, భూతరాజు సైదులు, ముషిని సంధ్య, గండూరి జయమ్మ, చంద్రకళ,లక్ష్మమ్మ,విజయ,భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఈ ఎల్వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్

**గట్టుప్పల్(మునుగోడు), నీలగిరి వార్తా ప్రతినిధి,**

మునుగోడు మండలం గూడపూర్ గ్రామానికి చెందిన దర్శనం నాగార్జున ఇటీవల మృతి చెందారు. గ్రామ మాజీ సర్పంచ్ జ్యోతి నాగేంద్రప్రసాద్ ఈ విషయాన్ని ఈ ఎల్ వి ఫౌండేషన్ కు తెలిపారు. వెంటనే స్పందించిన ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగి దిండ్ల అశోక్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరి పిల్లల చదువుల కోసం పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబానికి ధైర్యాన్ని చెప్పి భరోసా కల్పించారు. ఆ తర్వాత గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. గ్రామంలో తిరిగిప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బడుగు బలహీన వర్గాల కోసం విద్యా, వైద్యం కోసం ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్ పర్సన్ డా!! ఈ భాస్కర్ ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. వీరి వెంట ఫౌండేషన్ సభ్యులు గొరిగే శంకర్, బండమీది కిరణ్., గ్రామ ప్రజలు ఖమ్మంపాటి నరసింహ, దేశిడి వెంకన్న, దేసిడి పెద్ద వెంకన్న, పగడాల నాగయ్య, దర్శనం శ్రీనివాస్, అక్కెనపల్లి సతీష్, నారి మల్లయ్య, కంచి యాదయ్య, దోర శ్రీశైలం, ఉప్పరి యాదగిరి, జీడిమడ్ల ప్రవీణ్, నవీన్ మహిళలు జయమ్మ, కలమ్మ, రాధా యువకులు దేసిడి కృష్ణ, దర్శనం ప్రసాద్, దర్శనం ప్రకాష్, దర్శనం నాని, శివ తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 23**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం లో మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది మద్దిరాల మండల పరిధిలోని కుంటపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుంట్టపల్లి నాగరాజు తల్లి భద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం మద్దిరాల మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ దశదిన కర్మకు హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం భద్రమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 ల రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి దామెర్ల వెంకన్న కోడి శ్రీను వడ్డానం మధుసూదన్ లావుడియా వెంకన్న అక్కిరెడ్డి ఉపేందర్ రెడ్డి కోతి సుధీర్ రెడ్డి వెలుగు వెంకన్న నాగలి శ్రావణ్ రేసు వెంకన్న మారెల్లి యాకయ్య మల్యాల నరసయ్య పొన్నం పెద్ద గండయ్య గోల్కొండ రవి గోల్కొండ మల్లేష్ అంపాక నాగరాజు బొంద విజయ్ కుంటపల్లి రమేష్ దేవేందర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు గుడపాటి రాజశేఖర్ అనువారు దుర్గ వెంకటరమణ శాండ్ ట్రేడర్స్ ద్వారా కుమారదేవం గ్రామంలో ఉన్న ఓపెన్ శాండ్ రీచ్ ద్వారా ఇసుకను స్టాక్ పాయింట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హౌసింగ్ కార్పొరేషన్ కు విశాఖ జిల్లా, అనకాపల్లి జిల్లాలకు సప్లై చేస్తుండగా సదరు స్టాక్ పాయింట్ వద్ద భీమవరం పట్టణానికి చెందిన కునుపూడి శ్రీనివాస్ అలియాస్ చిరుత శ్రీనివాస్ అను వారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హౌసింగ్ కార్పొరేషన్ వారు గుమస్తాగా నియమించినట్లు అదే విధముగా శ్రీనివాసు అల్లుడైన పంపన గణపతి ని ఫిర్యాదుదారునికి పరిచయం చేసి నాకు లారీ ఉందని చెప్పి ఇసుకను రవాణా నిమిత్తము ఫిర్యాది దారుణ వద్ద నియమించిగా ఫిర్యాదుదారుడు ప్రతిరోజు స్టాక్ పాయింట్ ను సాయంత్రం 6 గంటలకు మూసివేసిన తర్వాత స్టాక్ పాయింట్ యొక్క గుమస్తా అయిన కుడిపూడి శ్రీనివాసు అతని అల్లుడైన పంపన గణపతి స్టాక్ పాయింట్ నుండి సుమారు 196 ట్రిప్పులు ఇసుకను సుమారు 6, 47,881.92/- విలువ గల ఇసుకను ఫిర్యాదిని మోసగించి తరలించినట్లు మరియు ఫిర్యాది వద్ద ఇసుక రవాణా లారీ ద్వారా చేయుటకు గాను ఎనిమిది లక్షల రూపాయలు అడ్వాన్సుగా తీసుకున్నట్టు మరియు పంపన గణపతి తన కుటుంబ అవసరాల నిమిత్తము వారి యొక్క లారీని దస్తావేజు అగ్రిమెంట్ చేసుకుని ఫిర్యాది వద్ద నుండి 15 లక్షల రూపాయలు తీసుకొని లారీని ఫిర్యాదికి అప్పగించి రిజిస్ట్రేషన్ ను ఫిర్యాది పేరు పై మార్చుకుండా రాత్రి సమయంలో లారీని తీసుకుని వెళ్లి నవాబుపాలెంలో ఉంచి ఫిర్యాదిని మొత్తముగా సుమారు 30 లక్షల రూపాయల వరకు మోసగించినట్లు ఫిర్యాది రిపోర్ట్ లోని అంశాలు. సదరు రిపోర్ట్ పై కొవ్వూరు రూరల్ ఎస్సై కే.శ్రీహరిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# స్వస్త్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

**మార్కాపురం, సెప్టెంబర్ 22,నీలగిరివార్త: ప్రతినిధి**




ఆరోగ్యకరమైన భారతదేశం కోసం మహిళలతో పాటు కుటుంబాలకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో, "స్వస్త్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం కింద, సోమవారం ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో గల అర్బన్ హెల్త్ సెంటర్ లో వైద్య శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరంలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించబడి, వైద్యులు ప్రజలను పరిశీలించి, అవసరమైన సూచనలు, ఆరోగ్య సలహాలు అందించారు. అలాగే, అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయబడ్డాయి.ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే కాకుండా, కుటుంబ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచే దిశగా ముందడుగు వేసారు.

# రైతుల భూములు లాక్కోవద్దు

## - సిపిఎంజిల్లా కార్యదర్శి వీరారెడ్డి

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 22:**

పచ్చని పంట భూములను పాడు చేసే ట్రిబుల్ ఆర్ మాకొద్దు అని రైతులు ఆవేదన చెందుతున్నారని, బలవంతంగా రైతుల దగ్గర భూములను లాక్కోవద్దని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. గట్టుపల్ మండల పరిధిలోని గట్టుప్పల్, తెరటుపల్లి, నామాపురం గ్రామాలలో సిపిఎం సర్వే బృందం ట్రిబుల్ ఆర్ పేరుతో భూములు కోల్పోతున్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గట్టుప్పల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు రైతులతో కలిసి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రిబుల్ ఆర్ నిర్మిస్తే భూమికి భూమి కావాలని, ఆ కుటుంబంలో ఒక ఉద్యోగం ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

రేవంత్ రెడ్డి నియోజకవర్గం లో ట్రిబుల్ ఆర్ వల్ల భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి సుమారు కోటి రూపాయల వరకు ఇచ్చారని, రైతుల భూములపై ఎంత నష్టపరిహారం ఇస్తారో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు.ఓపెన్ వాల్యూవేషన్ ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ ప్రాంత రైతులకు తెలవకుండా అలైన్మెంట్లు రూపొందించడం సరైనది కాదని, భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే ఆయా గ్రామాల రైతులతో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ట్రిబుల్ ఆర్ వల్ల భూములు కోల్పోతున్న రైతులకు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని అమలు చేయాలని, 2013 చట్టాన్ని అమలు చేసి నష్టపోతున రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి అయిలయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, ధనుంజయ గౌడ్, సుధాకర్, వెంకటేష్ ,నరసింహ, సత్తిరెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ తోనే అభివృద్ధి జరుగుతుంది వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 22:**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ సాకారంతో గట్టుప్పల మండలం అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పగిళ్ల యాదయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భీమగాని మల్లేశం అన్నారు. సోమవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రెండు పర్యాయాలు సర్పంచ్ గా గెలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నామని జగన్నాధాన్ని విమర్శించడం సరియైనది కాదన్నారు.ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జగన్నాథానికి ప్రజల్లో ఉన్న గుర్తింపును చూసి, మంత్రి కేటీఆర్ పార్టీలోకి రావాలని ఆహ్వానించింది

బిఆర్ఎస్ నాయకులు మర్చిపోయారా అని ప్రశ్నించారు.? కాంగ్రెస్ హయాంలోనే బడుగు బలహీన వర్గాల బతుకులు మారుతాయని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బండారి అంజయ్య, పున్న శివ,యువజన విభాగం అధ్యక్షులు పగిళ్ల ఆది, పగిళ్ల శంకర్, మాధగోని ఆంజనేయులు, చేనేత సెల్ అధ్యక్షులు కర్నాటి గణేష్, పగడాల రాజు, దుబ్బాక సుధాకర్, ఎర్ర కుమార్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# వెల్ఫేర్ బోర్డులో పెండింగ్ క్లైమూలను విడుదల చేయాలి

## భావననిర్మాణ కార్మికసంఘం మండలకార్యదర్శి అల్లి నాగరాజు

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: సెప్టెంబర్ 22**

మునగాల: భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ముందు జరుగు దార్నాను జయప్రదం చేయలని భవన నిర్మాణకార్మిక సంఘం మండలకార్యదర్శి అలీ నాగరాజు కార్మికుల పిలుపునిచ్చారు.

తాడువాయి, నేలమర్రి, గ్రామాలలో కార్మిక సంఘం మునగాల మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పైన సర్వే నిర్వహించి న్నారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి అల్లి నాగరాజు మాట్లాడుతూ, గ్రామాలలో భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో లేబర్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెండింగ్లో క్లైమ్ లకు నిధులను విడుదల చేయాలని అన్నారు. వెల్ఫేర్ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు 346.36 కోట్లను ఇవ్వడాన్ని వ్యతిరేకేస్తూ, తక్షణమే ఆ నిధులను తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని, సూర్యాపేట జిల్లాలో కార్మిక సంక్షేమ కార్యాలయాలలో ఖాళీగా ఉన్న ఏసీఎల్ ఏఎల్ఓ జూనియర్ అసిస్టెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలనే డిమాండ్ చేస్తూ, జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్యాలయాల ముందు మంగళవారం ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి కోల ఆంజనేయులు, భూక్య నాగరాజు, బాల ఉపేందర్, సోమయ్య, కుడుముల వెంకటేశ్వర్లు, సురేష్, ఆకుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు యూరియా కొరతా రాకుండా చర్యలు చేపట్టాలి

- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో గీసుగోండ,సంగెం,ఖిలా వరంగల్ మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు యూరియా కొరత తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.నానో యూరియా వాడకం పెంచాలి అని, నానో యూరియా పై రైతులలో అవగాహన కల్పించాలని అన్నారు.అలాగే యూరియా పంపిణీని పూర్తిగా పర్యవేక్షించి, దళారులు లేదా అక్రమ రవాణా లాంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏడిఏ నర్సింగం, గీసుగోండ,సంగెం, ఖిలా వరంగల్ మండలాల ఏవోలు, ఏఈవోలు, సొసైటీ సీఈవోలు, ప్రైవేట్ కంపెనీల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## లోక కళ్యాణ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

- నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరం లోని వీధి వ్యాపారులు ఫుడ్ స్ట్రీట్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఫుడ్ స్ట్రీట్ వ్యాపారులకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ( మెప్మా ) ఆధ్వర్యంలో ఆహార భద్రత ప్రమాణాలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఫుడ్ కు సంబంధించిన వ్యాపారాలు నిర్వహించే వ్యాపారులు రుచి నాణ్యత ప్యాకింగ్ అంశాలను దృష్టి లో ఉంచుకొని వ్యాపారాలు నిర్వహిస్తే విజయ వంతం అవుతారని ప్రజల అభీష్టం మేరకు ఇష్టపడే ఫుడ్ కు చెందిన వ్యాపారాలు చేస్తే అధిక లాభాలు పొందవచ్చునని ఫుడ్ వ్యాపారాలు నిర్వహించే వారికి కూడా గ్రూపులు ఏర్పాటు చేసి లోన్ లు అందించేలా చూస్తూ వారి ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడాలన్నారు.పి ఎం స్వనిధి పథకం లో భాగం గా అందించే రుణాలను వినియోగించుకుని వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవాలని డిజిటల్ చెల్లింపుల పై అవగాహన పెంచుకోవాలని ఫుడ్ సంబంధిత వ్యాపారులకు ఫుడ్ సేఫ్టీ తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పై శిక్షణ అందజేస్తున్నామని అట్టి ప్రమాణాలను పాటించాలన్నారు.కమిషనర్ మాట్లాడుతూ కొత్తగా వ్యాపారాలు నిర్వహించుకోవాలని కునే వీధి వ్యాపారులు ఫుడ్ స్ట్రీట్ వ్యాపారులు ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే లోక కళ్యాణ్ మేళా లో తమ పేరు నమోదు చేసుకొని అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, వీధి వ్యాపారులు ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ వారు అందజేసే సర్టిఫికెట్ పొందాలని అట్టి సర్టిఫికెట్ ఎలా పొందాలో మెప్మా అధికారులు అవగాహన కలిగించాలని నాణ్యమైన ఉత్పత్తులతో తయారు చేసే ఆహార పదార్థాలకు మార్కెట్ లో డిమాండ్ ఉంటుందని నగరం లో వ్యాపారాలు నిర్వహించుకునే ఫుడ్ స్ట్రీట్ వ్యాపారులు రోజు వారి వ్యాపారాలు ముగిసిన అనంతరం మిగిలిపోయిన వ్యర్థాలను కవర్ లో కట్టి మీ వద్దకు వచ్చే శానిటేషన్ సిబ్బందికి అందజేసి బల్దియా కు సహకరించాలని కమిషనర్ అన్నారు.ఈ సందర్భం గా ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి విధి విధానాలను చేపట్టాల్సిన హైజీన్ పద్ధతులను దృశ్య మాధ్యమం ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో పిడి మెప్మా జోనా డి ఏం సి రజిత రాణి టి ఎం సి లు రమేష్ వెంకట్ రెడ్డి తోపాటు సి ఓ లు ప్రవీణ్ శ్రీలత సుజాత గుండు రమాదేవి అలీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం

### ముదిగొండలో మహిళలకు ఉచిత కంటి పరీక్షలు

ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 22.

ముదిగొండ: ముదిగొండలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం' కార్యక్రమంలో భాగంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 62 మంది మహిళలకు కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు అందజేశారు.వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ పుల్లయ్య ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆయుష్ హోమియో వైద్యాధికారి నస్రీన్ జహాన్, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, ఇతర వైద్య సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మహిళల ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పడానికి విదేశీ పత్తి దిగుమతి 11% సుంకాన్నిఎత్తివేయడానికి కారణాలు

### యూరియా కొరతను సృష్టించింది కూడా అందుకే.

### హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి చంద్రకుమార్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం వరంగల్ అబ్బనికుంట లోని తెలంగాణ రైతు సంఘం భవనంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పత్తి రైతుల సదస్సు సంఘ అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన సదస్సు జరిగినది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి. చంద్రకుమార్ మాట్లాడుతూ భారత వాణిజ్య విధాన రూపకల్పన సందర్భంలో ఆగస్టు 7/2025 రోజున భారత రైతుల ప్రయోజనాలపై రాజీపడబోమని మోడీ ప్రభుత్వం నిస్వార్ధంగా ప్రకటించారు. ఇదే విధంగా ఆగస్టు 15న స్వతంత్ర దినోత్సవం సందర్భంగా తన ఉపన్యాసంలో రెడ్ ఫోర్ట్ నుండి రైతులు, పశు పెంపకం దారులు, మత్స్యకారులు రక్షణ కోసం మా ప్రభుత్వం గట్టి గోడగా నిలుస్తామని ప్రకటించారు. కానీ నాలుగు రోజుల్లోనే ఆగస్టు 19న పత్తి దిగుమతులపై విధిస్తున్న 11% సుంకాన్ని మొదట అక్టోబర్ చివరి వరకు ఆ తర్వాత డిసెంబర్ 31 వరకు పొడిగించారు. తద్వారా పత్తి రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి టెక్స్టైల్ మిల్లు యాజమాన్యాలకు మద్దతునిచ్చారు. ఈ విధంగా రైతుల ప్రయోజనాలను అమెరికన్ సామ్రాజ్యవాదుల ఒత్తిళ్లకు బలి పశువులుగా మార్చారు. పత్తి దిగుమతి సుంకం ఈ విధంగా రద్దు చేయడం వల్ల స్థానిక మార్కెట్ లో పత్తి ధరలు పడిపోతున్నాయి. దేశంలోని 60 లక్షల మంది రైతులు రైతు కుటుంబాలు జీవనాన్ని విచ్చినం చేస్తున్నాయి ఇప్పటికే పత్తి రైతులు తీవ్ర పంట నష్టం, రుణభారంతో రైతులు ఉన్నారు. దేశంలో రైతుల ఆత్మహత్యలు పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి 2025 మొదటి మూడు నెలల కాలంలో ఒక్క మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలోనే 767 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చు విధిలేని పరిస్థితిలో అతి తక్కువ ధరకు తమ ఉత్పత్తులను అమ్మల్సిన దుస్థితి ఈ ఆత్మహత్యలకు కారణం. ఇప్పటికైనా ప్రభుత్వాలు వ్యవసారంగానికి పెద్దపీట వేసి స్వామినాథన్ సిఫారసులను తూచా తప్పకుండా అమలు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.తెలంగాణ రైతు సంఘం గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వంలో రాజకీయ మార్పులు జరిగి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలని చేసిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విరోచిత చారిత్రక పోరాటం చేసి కేంద్రం చేసిన మూడు నల్ల చట్టాలను రద్దు చేసేందుకు నిరంతర పోరాటం చేసి విజయం సాధించాము. ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతులపై 11 శాతం టాక్సు రద్దు చేయడం జరిగింది. దీనివలన పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. మార్కెట్లో




కొనుగోలుదారులు ముందుకు రావడం కష్టమవుతుంది దీని వలన తగిన ధర చెల్లింపుకు వ్యాపారస్తులు ముందుకు రారు కనుక పత్తి రైతు తీవ్ర నష్టాలకు లోను కాక తప్పదు అని అన్నారు రైతులు ఐక్యతగా వస్తున్న పరిణామాలకు అనుగుణంగా పోరాటాలు చేసి వ్యవసాయం నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది అని అన్నారు ఈ సదస్సులో తీర్మానించిన డిమాండ్లు1 విదేశాల నుండి దిగుమతి చేసుకునే పత్తిపై 11% టాక్స్ రద్దు విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి. 2) పత్తి క్వింటాకు రూపాయలు 12,000/-కనీస మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. 3) స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుపరిచి రైతులకు అండగా ప్రభుత్వాలు నిలవాలి.4) కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( %జజ×% ) రైతులకు అండగా నిలవాలి. రైతుల నుండి పత్తిని కొనుగోలు చేసిన వెంటనే నగదు చెల్లించాలి. 5) రాష్ట్రంలో పత్తి ఆధారిత పరిశ్రమలను స్థాపించి పత్తి ఉత్పత్తి ప్రాధాన్యతను పెంచాలి.ఈ డిమాండ్ల సాధనకై రైతులు, రైతు కూలీలు, శ్రేయోభిలాషులు ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందని సదస్సు భావించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఓదెల రాజయ్య తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి, సోమ రామ్మూర్తి తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్, %వీ.ణ%. హుస్సేన్, సుదమల్ల భాస్కర్ %శా×ఖా% రాష్ట్ర నాయకులు, నేతి వెంకన్న కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు, ఐతం నగేష్ %శా×ఖఖీ% జిల్లా నాయకులు, వంగూరు నరసింహ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ సంక్షేమ సమితి, ఊరటి అంశాల రెడ్డి, ఆకుల రుద్ర ప్రసాద్, కత్తి సుధాకర్, సిరిపు రవీందర్, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, లడే మోహన్ రావు, మోకిడ పేరయ్య, జంగ జనార్ధన్ రెడ్డి, బుల్లి ఎల్లయ్య, మల్ల విజేందర్, వజ్ర రాజు, కొల్లూరు మోహన్ రావు, గుండెకారి రాజేశ్వరరావు, బరిపటి రవీందర్, సోమిడి సాంబయ్య, సముద్రాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## 41వ డివిజన్లో బిజెపి సేవాపక్ష కార్యక్రమంలో అమ్మ పేరుతో ఒక మొక్క నాటిన బిజెపి శ్రేణులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్నటువంటి సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా నేడు "అమ్మ పేరుతో ఒక మొక్క "నీ సేవా పక్షం కో కన్వీనర్ కర్నే రవీందర్ ఆధ్వర్యంలో 41 వ డివిజన్ లోని నాగమయ్య దేవాలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు వీరితోపాటు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, సేవ పక్షం కో కన్వీనర్ కొంతం సంగీత్ జిల్లా ఉపాధ్యక్షులు ఏకాంతం గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్, బోరిగం నాగరాజు, మహమ్మద్ రఫీ, బిజెపి నాయకులు కర్నే వాసుదేవ్, ఐక్కి రంజిత్, మోహనా చారి, జనార్దన్, అరుణ్, వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, మహిళా మోర్చా నాయకురాలు బండి సుజాత, ఉషారాణి, స్వర్ణ, రాజేశ్వరి, స్వరూప తదితర స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ అంబేద్కర్ భవనంలో సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ %-% షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు నాయని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగ 135 మంది లబ్ధిదారులకు రూ.1,35,15,600 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.

128 మంది లబ్ధిదారులకు రూ.43,28,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.262 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి%-%సంక్షేమ పథకాలను రెండు కళ్లుగా ముందుకు నడిపిస్తోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై వడ్డీలు కడుతునే, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా అమలు చేస్తోందని పస్పష్టం చేశారు. కాంగ్రెస్ నిజమైన పేదల ప్రభుత్వం అని, బడుగు%-%బలహీన వర్గాలకు అండగా ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కవచంగా నిలుస్తోందని డా. కడియం కావ్య తెలిపారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. వరంగల్లో గత ఇరవై ఏళ్లుగా పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు, కాంగ్రెస్ పాలనలో ఒక్కొక్కటిగా పూర్తి అవుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సమతుల్యంగా ముందుకు సాగడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.




## కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కరీమాబాద్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హైస్కూల్లో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడం సబిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం అద్భుతం ఉత్సాహంగా జరిగింది పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సుమారుగా 200 మంది విద్యార్థినిలు తమ ఇంటి వద్ద నుండి బతుకమ్మలను తీసుకువచ్చి ఆడారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఏ పూజలోనైనా పువ్వులను ఉపయోగించడం ఆనవాయితీ, ఆ పూలనే పూజించే పండుగ బతుకమ్మ అన్నారు. తెలంగాణలో పుట్టి ప్రపంచ ఖ్యాతి ని అర్జించిన బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు సబిత మాట్లాడుతూ ఆడపడుచుల కొంగుబంగారం బతుకమ్మ అన్నారు. ప్రకృతితో మమేకమైన పండుగ ఇది, అడవిలో పుట్టిన గునుగు, తంగేడు, బంతి, చామంతి, లాంటి ఎన్నో ఔషధ గుణాలు ఉన్న పుష్పాలతో బతుకమ్మను పేర్చడం నిమజ్జనం జరపడం ద్వారా కాలానుగ్రత వ్యాధుల నుండి రక్షణ పొందడం జరుగుతుందని అన్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా నిర్వహించే పిండి వంటలు శారీరక పుష్టిని ఇస్తాయని అన్నారు .కావున సాంప్రదాయంగా వచ్చే పండుగలను క్రమబద్ధంగా నిర్వహించుకోవాలని అన్నారు ఈ సందర్భంగా బతుకమ్మలను పేర్చి పాఠశాలకు పంపించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారని వారు తెలిపారు.



## వేయి స్తంభాల ఆలయంలో దుర్గామాతకు పూజలు చేసిన ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేయి స్తంభాల ఆలయంలో దుర్గామాతను సోమవారం స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని, సమాజానికి శుభసూచక మార్గ దర్శకత్వాన్ని అందిస్తాయన్నారు. వరంగల్ చారిత్రక ఆలయాలు, దేవాలయాలు మన సంస్కృతి వైభవానికి ప్రతీకలని తెలిపారు. దేవి కటాక్షంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వరంగల్ మహానగరం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని అమ్మవారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా భక్తుల సౌకర్యం కోసం ఆలయాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు తాను కృషి చేస్తానని ఎంపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రుల్లో మొదటి రోజు బాల త్రిపుర సుందరి అమ్మవారిగా అలంకరణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో 2025 విశ్వావసు నామ సంవత్సర శ్రీ భద్రకాళి దేవి శరన్నవరత్ర మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా ప్రారంభింపబడ్డాయి. ఉదయం గంటలు 04-00లకు నిత్యహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్ధన జరిపారు. అమ్మవారు అనుగ్రహించిందన్న సూచన రాగానే గణపతి పూజ, పుణ్యహవాచనం, ఉత్సవ పూర్వాంగ విధి నిర్వహించిన పిమ్మట అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించారు. పంచామృతాలు, పంచోధకాలు, ఔషధులు, వృక్షపల్లవ కషాయాలు, సుగంధ ద్రవ్యాలు ఇత్యాది పలు విధములైన వస్తు సంభారములతో రెండు గంటల పాటు సాగిన ఈ అమ్మవారి అభిషేకం ఒక అమితమైన ఆనందాన్నికలిగించింది. అనంతరం నవరాత్రులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఎంపీ కడియం కావ్య కు ఆలయ చైర్మన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తణుకునూరు వీరన్న , కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోత్కూరి గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ , పాలడుగు ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్, మూగ శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి రామల సునీత, భద్రకాళి శేషు అయ్యగారు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం భేరీపూజ జరిపిన అనంతరం ఉత్సవాల ద్వజారోహణం జరిపారు. అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి పూజారాధనలు జరిపిన తర్వాత అమ్మవారిని ఉదయం వృషభ వాహన సేవ మీద సాయంకాలం మృగవాహన సేవ మీద ఊరేగించారు. వృషభ వాహన సేవ మీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడంవలన ధర్మశ్రద్ధ, మృగ వాహన



సేవమీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వలన చంచలత్వాన్నివీడి మనస్సు సాధనలో నిమగ్నమై సాధకుడి సాధన సక్రమంగా సాగుతుందని భద్రకాళి శేషు తెలిపారు. అట్లే బాలా త్రిపురసుందరి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించిన భక్తులకు కుండలినీ శక్తి జాగృతమై సాధనకు ఆటంకం కలిగిస్తున్న అసూరీ శక్తులను దూరం చేస్తుంది. కుండలినీ శక్తి జాగృతమైన సాధకులకు సకలార్ధసిద్ధి కలుగుతుంది. ఈ రోజు ఉభయ దాతలైన ప్రముఖ పారిశ్రామికవేత్త బాసాని విశ్వప్రకాశ్ %-%శోభ దంపతులు, బాసాని సాయి వీక్షిత్ రాజ్-డాక్టర్ నిహంతి దంపతులు, బాసాని కావ్యత్, హైదరాబాద్ వాస్తవ్యులు దొంతుల కృష్ణారెడ్డి సుధా దంపతులు తోట కిరణ్ కుమార్ కీర్తి దంపతులు మహేష్ జాజు భావన జాజి దంపతులు దేవరాజ్ బజాజ్ సుశీల దంపతులకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. తదుపరి నవరాత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేద పారాయణం మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శత చండీ యాగం, మహారుద్ర యాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మి యాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతి యాగం నిర్వహించుటకు దాతలచే యాగ సంకల్పం చేయించి యాగములు ప్రారంభిచారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి.

# ఓ సిటీ కనకదుర్గ దేవాలయంలో వైభవంగా ప్రారంభమైన దుర్గామాత శరన్నవరాత్రులు వేడుకలు

## జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించిన టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ కనకదుర్గ మాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన టిపిసిసి కార్యదర్శి కనకదుర్గా దేవాలయ కమిటీ అధ్యక్షులు మీసాల ప్రకాష్ ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుండి ప్రారంభమై 02 10 2025 రోజు వరకు కొనసాగుతాయని అన్నారు ప్రతిరోజు చండీ హెూమం పూజా కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మేయర్ ను కలిసిన దసరా ఉత్సవ కమిటీ బాధ్యులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణిని సోమవారం కార్పొరేషన్ లోని తన చాంబర్లో ఉరుసు కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ బాధ్యులు కలిశారు. ఉరుసు గుట్ట రంగలీల మైదానం వద్ద నిర్వహించే సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు నగరపాలక సంస్థ తరఫున అన్ని రకాల ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ప్రధానంగా విద్యుత్తు లైట్లు వాటర్ బార్కెట్స్ అంతర్గత రోడ్లు శానిటేషన్ మొదలైన సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు. లక్షలాదిగా వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కోరారు. ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేయర్ సుధారాణి మాట్లాడుతూ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మంద వెంకన్న, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, సహాయ కోశాధికారి వెళితే శివమూర్తి, వంగరి కోటేశ్వర్ ఇతర కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.



# సేవా పక్షం అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా "సేవా పక్షం" కార్యక్రమాలలో భాగంగా సోమవారం అమ్మ పేరుతో ఒక మొక్క ని సేవాపక్షం కో కన్వీనర్లు కొంతం సంగీత్, కర్నె రవీందర్ ఆధ్వర్యంలో రంగశాయిపేట నాగమయ్య దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై మొక్కలు నాటిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్, మహమ్మద్ రఫీ, బోరిగం నాగరాజు, బిజెపి నాయకులు మోహనా చారి, జనార్ధన్, అరుణ్, వాసుదేవ్, వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, బక్కి రంజిత్ మహిళా మోర్చా నాయకురాలు బండి సుజాత, మార్త ఉషారాణి, స్వర్ణజ రాజేశ్వరి, స్వరూప మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేములవాడ రాజన్న ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

## అమ్మ వారిని దర్శించి పూజలు నిర్వహించిన ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం భక్తి శ్రద్ధలతో ఆరంమయ్యాయి ఈ సందర్భంగా ఆలయంలో పుణ్యావ చనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు అమ్మవారికి అభిషేకం సతీసమేత పూజ పరివార దేవతలకు అభిషేకాలు గాయత్రి హవనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతేకాకుండా సుహాసిని పూజ గ్రామసేవలు కూడా ప్రారంభమయ్యాయి భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు ఆలయ ప్రాంగణం భక్తిమయ వాతావరణంతో కళకళలాడింది ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ కార్తీక్ రాజన్న ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం ఇచ్చి వేదొక్తి ఆశీర్వచనం చేశారు ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్ ఆలయ సిబ్బంది పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్స్ అదనపు డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన బాలస్వామి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్, ఆపరేషన్ విభాగం నూతన అదనపు డీసీపీగా జి. బాలస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. అదనపు డీసీపీ బాలస్వామి గతం వరంగల్ పోలీస్ కమిషరేట్ లో ట్రాఫిక్ ఏసీపీగా సమర్ధవంతంగా పనిచేశారు.




# ఎస్ టి పి ఏర్పాటు కు గల అవకాశాలను పరిశీలించండి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఖాజీపేట ప్రాంతం లో క్షేత్ర స్థాయిలో పర్యటనలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఎస్ టి పి సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ఏర్పాటు కు గల అవకాశాలను పరిశీలించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదు పట్ల స్పందించిన కమిషనర్ ఖాజీపేట ప్రాంతం లో క్షేత్ర స్థాయిలో సందర్శించి ఎదుర్కొంటున్న సమస్యను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. బల్దియా పరిధి 62వ డివిజన్ కాజీపేట ప్రాంతంలో డ్రైనేజీ మూసుకుపోయి ఔట్ లెట్ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు అందజేసిన నేపథ్యంలో ఎఫ్ సి ఐ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి మాట్లాడుతూ గతంలో ఎఫ్ సి ఐ గోదాం నుండి మురికి నీరు ప్రవహించేదని కానీ గోదాం వాళ్ళు అభ్యంతరాలు వ్యక్తం చేసిన నేపధ్యం లో ఎఫ్ సి ఐ అధికారులు బల్దియా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నేరుగా వడ్డేపల్లి ప్రాంతం లోకి తరలించేలా చూడాలని అక్కడ కూడా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంటే రహ్మత్ నగర్ ప్రాంతం లోనే స్థానికం గా ఎస్ టి పి నిర్మించడానికి గల అవకాశాలు పరిశీలించాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ రజాలే జక్కుల రవీందర్ యాదవ్ సి ఏం హెచ్ ఓ డా. రాజారెడ్డి ఈఈ రవికుమార్ డిఈ రాగి శ్రీకాంత్ ఫూడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డివిజనల్ మేనేజర్ ప్రఖార్ వర్మ. మేనేజర్లు శ్రీనివాస్ రెడ్డి. శ్రీకాంత్. శ్రీధర్. వెంకటనారాయణ. ఎఫ్ సి ఐ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఇళ్లపై బుల్డోజర్లు కాంగ్రెస్‌ను నమ్మనిందుకు నిండా మునిగారు బిఆర్ఎస్ అధ్యక్షుడు కెటిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్22నీలగిరి వార్త.**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు- వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1 బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటు-న్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు- ప్రజల నుంచి ఎంతో భారం వేశారు. మోదీ గతంలో చెప్పినట్లు- ప్రజలందరికీ రూ.15 లక్షలు ఇస్తే పండగ చేసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# కెనెడాలో ఖలిస్తానీ ఉగ్రవాది అరెస్ట్ పన్నూకు అత్యంత సన్నిహితుడుగా పేరు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22నీలగిరి వార్త.**

ఖలిస్థానీ ఉగ్రవాది ఇందర్జీత్ సింగ్‌గోసల్ కెనడాలో అరెస్టయ్యాడు. సిఖ్స్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటు-వాద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకడైన గుర్‌పత్వంత్ సింగ్ పన్నూకు అతడు సన్నిహితుడు. 2023 నుంచి గోసల్ కెనడాలో ఎస్ఎఫ్‌జే కార్యకలాపాలు చూసుకుంటున్నాడు. ఆయుధాలు కలిగిఉండటం సహా పలు అభియోగాలపై గోసల్‌ను అట్టావాలో తాజాగా అదుపులోకి తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. గత నవంబర్‌లోనూ కెనడా పోలీసులు అతడిని అరెస్టు చేశారు. గ్రేటర్ టొరంటో ఏరియాలోని ఒక హిందూ ఆలయం వద్ద చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలో ప్రమేయం ఉందని ఆ సమయంలో ఆరోపణలు వచ్చాయి. తర్వాత షరతులతో కూడిన బెయిల్ మంజూరు అయింది. ఇదిలాఉంటే.. ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక కొత్త అధ్యాయానికి తెరతీసేందుకు భారత కెనడాల మధ్య అంగీకారం కుదిరిందని ఇటీవల మన విదేశాంగ ప్రకటించింది. ఈ అంగీకారంలో భాగంగా ఉగ్రవాదం, అంతర్జాతీయ నేరాలను ఎదుర్కొనేందుకు కలిసి పనిచేయాలని నిర్ణయించినట్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. 2023లో ఒక సిక్కు వేర్పాటు-వాది హత్య అనంతరం ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రెండు దేశాలు సంబంధాలను పునరుద్ధరించు కుంటున్నాయి. దానిలో భాగంగా భారత్, కెనడాలు ఉపసంహరించుకున్న రాయబారులను ఇటీ-వల తిరిగి నియమించుకున్నాయి. అనంతరం సంబంధాల పునరుద్ధరణే లక్ష్యంగా దేశ రక్షణ సలహాదారు అజిత్ దోభాల్, కెనడా భద్రతా సలహాదారు నథాలీ డ్రొయిన్‌ల మధ్య చర్చలు జరిగాయి. జూన్‌లో కెనడాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ ఇరు దేశాల సంబంధాలపై అక్కడి ప్రధాని మార్క్ కార్నీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అరెస్ట జరగడం విశేషం.

## శరన్నవరాత్రులు ప్రారంభం మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవి రూపం. (అమ్మవారు)

**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి...**



రామారెడ్డి మండల కేంద్రంలో రామారెడ్డి యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రులను భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. దాదాపు 25 సంవత్సరాల నుండి రామారెడ్డి యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతను నెలకొల్పడం జరిగింది. అలాగే రామారెడ్డి గ్రామంలో వేడుకలను గ్రామస్తులు మహిళలు యువకులు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. మరియు దుర్గామల వేసుకుని దుర్గాదేవిని నిమజ్జనం చేసే వరకు ప్రతిరోజు పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. రామారెడ్డి గ్రామంలో యువత భక్తిశ్రద్ధలతో దుర్గా శరన్నవరాత్రుల ఉత్సవాలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు మరియు రామారెడ్డి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆశీర్వాదం రామారెడ్డి గ్రామంపై మరియు మండల ప్రజలపై ఉండాలని అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భక్తులు కోరుకుంటున్నాను.



## చందుర్తి మండలం లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

### బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామశాఖ అధ్యక్షులు దారం రాజు ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను మరియు చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొమ్ము శంకర్ తల్లి కనకమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా ఇదే గ్రామానికి చెందిన ఖదీర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను చందుర్తి మండల కేంద్రానికి చెందిన ద్యావనపల్లి అరవింద్ వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య సింగిల్ విండో ఛైర్మన్ కిషన్ రావు తిప్పని శ్రీనివాస్ గ్రామ నాయకులు గసిగంటి కిషన్ శంకర్ పరశురాములు సీనియర్ నాయకులు డప్పుల అశోక్ చిలుక పెంటయ్య రమేష్ గౌడ్ మల్లిక్ ఏనుగుల శ్రీనివాస్ ఈర్లపల్లి రాజు రమేష్ రావు దుమ్ము అంజయ్య ఇస్మాయిల్ గంగాధర్ కమలాకర్ తదితరులు ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి జైలు శిక్షతో పాటు జరిమానా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించి దొరికిన 29 మందికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు కామారెడ్డి పట్టణ సీఐ నరహరి తెలిపారు. 29 మందిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నలుగురికి ఒకరోజు చొప్పున జైలు శిక్ష, మిగతా వారికి జరిమానా విధించినట్లు తెలిపారు. అనంతరం వీరికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ రూల్స్‌ని ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని సూచించారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 24 ఫిర్యాదులు స్వీకరణ జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 24 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వినతులు ఫిర్యాదులు స్వీకరించి అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా నమ్మకం కలుగు తుందన్నారు గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటి కప్పుడు ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగు తుందని అన్నారు గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



## భవానీ దేవి (భువనేశ్వరి) శరన్నవరాత్రులు ప్రారంభం

### మొదటి రోజు బాల త్రిపుర సుందరి మహాదేవి రూపం

### తెలంగాణ వరసిద్ధి వినాయకుడిగా భక్తులు కొలుస్తారు

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**



కామారెడ్డి పట్టణ కేంద్రంలో పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ (శివపురం) లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రంలో కొలువుదీరిన అమ్మలగన్న మాయమ్మ ముగ్గురమ్మల మూల పూటమ్మ శ్రీ మహంకాళి మహాలక్ష్మి సరస్వతి రూపిని శ్రీ భవాని భువనేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం భవాని అమ్మవారు బాల త్రిపుర సుందరి మహాదేవి స్వరూపములు అలంకృతులై శైల పుత్రికగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జగన్మాత యొక్క అనుగ్రహ ఆశీస్సులు పొందారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన అర్చకులు..యజ్ఞం సంపత్ కుమార్ శర్మ..ఆలయ కమిటీ..అధ్యక్షులు. సుతారి అంజయ్య ప్రధాన కార్యదర్శి..బుంబోతుల రవీందర్ గౌడ్..కోశాధికారి. బి.విశ్వనాథం.మరియు కార్యవర్గ సభ్యులు శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సోమవారం బెల్లంపల్లి పట్టణంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతు విపరీతంగా పెరుగుతున్న సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బాధితులు, నిరుపేదలు తన నివాసానికి వచ్చి అనేక సమస్యలు చెపుతున్నారని తెలిపారు. తను అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. సామాన్య వ్యవసాయ కుటుంబం నుంచి కార్యకర్తగా నాయకుడిగా ఎదిగిన చిన్నయ్య మార్కెట్ ఏరియాలో అత్యంత సామాన్యంగా పర్యటిస్తున్న ప్రజాధరణ ఏమాత్రం తగ్గలేదు..



## స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

### నరేష్ పీకే (మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మాజీ)

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**



పథకాలు అమలు చేయలేక అభివృద్ధి చేతకాక ఎన్నికల గడువులను కోర్టుకు కోరుతున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నిధులతో గ్రామాలు అభివృద్ధి చేసుకుంటాం గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామపంచాయతీలలో నిధులు లేకపోవడం వల్ల జీతాలు చెల్లించకపోవడం వల్ల పండుగ వాతావరణం లేకుండా గ్రామాలలో మురికి కాలువలు చెత్తాచెదారం అలాగే నిల్వ ఉండిపోతున్నాయి,స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహిస్తూ తాము ఈ గడిచిన రెండు సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధి గ్రామాలలో చేయలేదు కాబట్టి ప్రజలు తమను తిరస్కరించే అవకాశం ఉందని స్థానిక సంస్థల్లో ఓడిపోతామనే భయంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను పదేపదే వాయిదా వేస్తూ కోర్టులకు గడువులను కోరుతుంది, ఈ గడిచిన 20 నెలల్లో ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం వారి పరిపాలన ఎంత దయనీయ పరిస్థితుల్లో కొనసాగుతుంది అర్థమవుతుంది, పరిపాలన చేతకాకపోతే ప్రభుత్వం రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లవలసిందిగా సూచిస్తున్నాను, ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ రాష్ట్రంలో మిగులు బడ్జెట్ కనిపించింది ఇప్పుడేమో తీరని అప్పుల్లో ఉన్నాం అప్పు పుట్టడం లేదు అని పదేపదే దేశ వేదికల పైన చెప్పడం రాష్ట్ర పరువు ను తీసే విధంగా ఉంది,

ఇప్పటికైనా స్థానిక సంస్థలు నిర్వహిస్తే కనీసం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రామపంచాయతీ నిధులతోని గత పది సంవత్సరాలుగా నడిచినట్టే అభివృద్ధి ఇప్పుడు కూడా జరిపించడానికి అవకాశం ఉంటుంది

## వేములవాడ పట్టణంలో పోషణ మాస ఉత్సవాలు

### ప్రీస్కూల్ పై అవగాహన సదస్సు నిర్వహించారు

### - వేములవాడ ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషణ కార్యక్రమలు చేయటం జరుగుతుంది అని తెలిపారు సోమవారం రోజున వేములవాడ పట్టణంలో ప్రీస్కూల్ మీద తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు మార్కెండేయ నగర్ కాలనీ బద్దిపోచమ్మ వీది ఎస్సి కాలనీ మహాలక్ష్మి వీధి అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్ అంజమ్మ పోషణ అభియాన్ ఇంచార్జి రాజకుమార్ పాల్గొన్నారు మార్కండేయ నగర్ కాలనీలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు మరియు పోషణ మాస ప్రతిజ్ఞలు నిర్వహించారు ఈ సందర్భంగా సీడీపీఓ సౌందర్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు ఎక్కవ పోషక విలువలు కలిగినే ఆహారం తీసుకోవాలని చెప్పటం జరిగింది పప్పులు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు మార్కండేయ నగర్ ఎస్సి కాలనీ బద్దిపోచమ్మవీది మహాలక్ష్మి విధి అంగన్వాడి సెంటర్ల టీచర్లు కే జ్యోతి మునెమ్మ సిర్ప కృష్ణకుమారి సరోజన ఆయాలు తల్లులు గర్భిణీ స్త్రీలు పిల్లలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాజంపేట్ పోలీస్ స్టేషన్‌ను అకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

### - విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతపై దృష్టి పెట్టాలి

### - ప్రజలు శాంతియుత వాతావరణంలో దసరా మరియు దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి. - జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సోమవారం రాజంపేట్ పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా మొదట రోల్ కాల్‌ను పరిశీలించి హాజరైన మరియు గైర్హాజరైన సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. మానవ వనరులను పూర్తిస్థాయిలో వినియోగం మరియు రోల్ కాల్ ప్రాముఖ్యతను వివరించి ఇది సిబ్బందిలో నిబద్ధతను, క్రమశిక్షణను పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారు. సిబ్బందితో మాట్లాడి అన్నిగ్రామాల సమాచారం మరియు సస్పెక్ట్స్, రౌడీ షీటర్స్ ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రతి కేసును నైపుణ్యంతో, నిజాయితీతో సమగ్రంగా విచారించి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతి పోలీస్ అధికారిపై ఉందన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులపై వేగంగా స్పందించి తక్షణమే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా మెరుగైన పోలీసింగ్ సాధ్యమవుతుందన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధుల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద చర్యలపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విపిఒలు తమకు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శిస్తూ, సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల రక్షణనే ధ్యేయంగా భావిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని అన్నారు. డయల్ 100 ద్వారా అందే ఫిర్యాదులపై వేగంగా, సమర్థవంతంగా స్పందిస్తూ, ప్రజలకు విశ్వాసం కలిగించేలా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకత్వాన్ని ఎస్పీ గారు అందించారు.

అదేవిధంగా ప్రజలు ప్రశాంత వాతావరణంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలు జరుపుకునే విధంగా బందోబస్తు ఏర్పాటు చేయాలని రాజంపేట్ పోలీసులకు ఎస్పి, ఎ ఎస్పి సూచించడం జరిగింది.



## బోయినపల్లి అంగన్వాడీ సెంటర్ లో పోషణ మాస ఉత్సవాలు

### వేములవాడ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం సెక్టర్ పరిధిలో బోయినపల్లి 2 వ సెంటర్ లో ఐసీడీస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు బోయినపల్లి అంగన్వాడీ కేంద్రం2లో ఈసిసిఇడే కార్యక్రమం సుప్రవైజర్ నిర్మల ఆధ్వర్యంలో చేశారు పోషణ మాస ప్రతిజ్ఞ చేశారు పోషక ఆహారాలపై అవగాహన కల్పించారు ఇందులో భాగంగా పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీలు బాలింతలు పోషక ఆహారాన్ని తీసుకోవాలని ప్రీ స్కూల్ గురించి ప్రత్యేకంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నిర్మల అంగన్వాడి టీచర్ భవాని ఆయ గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముదిగొండ మండలంలో పర్యటించి

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం

**ముదిగొండ , నీలగిరి వార్త సెప్టెంబర్ -22:**

ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సాయంత్రం డిప్యూటీ సీఎం ముదిగొండ మండలంలో పర్యటించి యడవల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు, యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, యడవల్లి ఎస్సీ కాలనీలో 68 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మాదాపురం ఎస్సీ కాలనీలో 31 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, ముదిగొండ గ్రామం ఎస్సీ కాలనీలో 59.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి మౌళిక వసతులను పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, నియోజకవర్గ ప్రజల కోరికలు అవసరాలు దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడుతాయని, అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, పేదలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా క్రింద 9 రోజులలో 9 వేల కోట్ల జమ, సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల జారీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం అర్హులైన నిరు పేదలందరికి రేషన్ కార్డు అందిస్తున్నదని,



ఇప్పటి వరకు 11 లక్షల పైగా పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు, పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం ఆలోచిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు మెరుగైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులు కల్పించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తేరటుపల్లిలో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## బాలా త్రిపుర సుందరి గా భక్తులకు దర్శనం

**గట్టుప్పల్ ,నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 22:**

గట్టుప్పల్ మండలం తేరటుపల్లి లో శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం వద్ద చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారు భక్తులకు బాలా త్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు. వేద పండితులు బ్రహ్మశ్రీ మాడ పాపయ్య శర్మ, పాల పవన్ శర్మ మంత్రోచ్ఛారణతో ప్రత్యేక పూజలు నిర్వహించగా... విగ్రహ దాత దంపతులు వరికుప్పల మల్లేష్ లక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా పూజలో పాల్గొని ఆశీస్సులు పొందారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం అమ్మవారి పూజలో పాల్గొని గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగాఉండేలా దీవించాలని,పాడిపంటలు సమృద్ధిగా పండేలా చల్లని చూపుతోచూడాలని అమ్మవారిని ప్రార్థించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగాప్రారంభమైన దేవీ నవరాత్రి ఉత్సవాలు

## కార్యక్రమంలోపాల్గొన్న ఉత్తమ్ పద్మావతిరెడ్డి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తోగటి యాదాద్రి

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: సెప్టెంబర్ 22**

మునగాల మండల కేంద్రంలో సోమవారం దేవీ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని పురవీధులనుండి అమ్మవారి విగ్రహాలను ఊరేగింపు చేసి విగ్రహ ప్రతిష్ట చేశారు. మండల కేంద్రంలోని శివాజీ యూత్ నిర్వహించడం దేవి నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఉత్తం పద్మావతిరెడ్డి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తొగటి యాలాద్రి పాల్గొన్నారు. పతాక ఆవిష్కరణ చేసి, పూజా కార్యక్రమాలను నిర్వహించారు.....



# నల్లగంతుల శివ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 22**

మొల్క పట్నం గ్రామానికి చెందిన నల్లగంతుల శివ (వయసు25 “సం”)అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి- మృతదేహానికి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నేనున్నానని అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యాన్ని కల్పించడం జరిగినది . ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య , మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పేరెల్లి నగేష్, సీనియర్ మండల నాయకులు భారీ పాండురంగం, మాజీ వార్డ్ నెంబర్ రాచూరీ వెంకన్న, కొమ్మనబోయిన ఆంజనేయులు మంగమ్మ, జె సైదులు, పి మహేష్, వి దుర్గాప్రసాద్, బి నరేందర్, బి బన్నీ, తదితరులు పాల్గొన్నారు



# ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలి

## కరపత్రం ఆవిష్కరణ

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 22**

హైదరాబాదులో జనవరి 25 నుంచి 28 తేదీల వరకు జరిగే ఐద్వా ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యులు మనల అరుణ కోరారు. సోమవారం స్థానికంగా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5వ ఐద్వా ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేస్తున్న ఐద్వా నాయకు రాళ్లు ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు మనుల అరుణ మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు విద్యా, వైద్యం, బాల్య వివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం తేవాలని కోరారు. మహిళలపై జరుగుతున్న హింస దాడులను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు కంచర్ల ఊర్మిళ ఐద్వా నాయకు రాలు జానకమ్మ, లింగమ్మ, పద్మ, లక్ష్మమ్మ, రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.



# 1613 రోజులుగా అన్నార్తులకు పేదలకు అన్నదానసేవలు

## అన్నదానానికి సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు మైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దాతల సహకారంతో 1613 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వొద్యాల వేణు మహమ్మద్ అబ్దుల్ రఫీక్ ప్రతాప నటరాజు పొలాస నక్క వేణు నమిలకొండ పవన్ కుమార్ సగ్గు రాహుల్ పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేసే ప్రజా ప్రభుత్వం పై విమర్శలు సరికాదు

## నిరంతరం ప్రజా సంక్షేమం ప్రజా హితం గురించి ఆలోచించే ప్రజానాయకుడు ఎమ్మెల్యే మదన్ మోహన్

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**



బిఆర్ఎస్, బిజెపి నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం ఎందుకంటే అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తున్న మా ప్రజా నాయకుడు మన ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్న గారి అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నాం .ఈరోజు ఏ నాయకులైతే మాట్లాడుతున్నారో వారు ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కనీసం ఒకరోజు కూడా ఇంటి నుండి బయటకు రానివారు ప్రజా సమస్యలు తెలుసుకోలేని వారు కూడా మాట్లాడడం హాస్యాస్పదం అని ఈ సందర్భంగా తెలిపారు మన గౌరవ శాసనసభ్యులు భారీ వర్షాలు వరదలను సైతం లెక్కచేయకుండా ప్రజల వద్దకు వచ్చి గ్రామాల్లో తెగిపోయిన చెరువు కట్టలను, కాలువలను కలవెట్లను ,పర్యవేక్షించి ప్రజలకు కష్టకాలంలో నేనున్నా అంటూ భరోసానిచ్చిన ప్రజానాయకుడు ఎమ్మెల్యే మదన్మోహన్ అన్నగారు అని తెలిపారుగత వంద సంవత్సరాలలో జరగని ప్రకృతి విలయ తాండవంకి పోచారం ప్రాజెక్టు ఒకపక్క గండి పడే అవకాశం ఉన్న సందర్భంలో రాత్రింబవళ్లు నీటిపారుదల శాఖ డిఇ ,డీఎస్పీ గారు ,ఎస్ఐ ,సిఐ, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరి సహకారంతో ప్రాజెక్ట్ పై నిరంతరం రాత్రింబవళ్లు మానిటర్ చేస్తూ ముందుగా ఇసుక బస్తాలను ఏర్పాటుచేసి , ఆ తర్వాత ప్రాజెక్టుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సుమారు 4000 ట్రాక్టర్ల మొరంతో ప్రాజెక్టును సురక్షితంగా కాపాడగలిగిన వ్యక్తి గౌరవ శాసనసభ్యులు మదన్ మోహన్ అన్న గారు. బొగ్గు గుడిసే వద్ద వరదల్లో చిక్కుకున్న కార్మికులను ఏ ఒక్కరికి కూడా ప్రాణనష్టం జరగకుండా ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలతోటి సురక్షితంగా బయటకు తీసుకువచ్చిన ఘనత గౌరవ ఎమ్మెల్యే మదన్మోహన్ గారిది అని తెలిపారు మరియు ఈరోజు మీరు మాట్లాడుతున్న లింగంపల్లి బ్రిడ్జి ఏదైతే ఉందో ఆ బ్రిడ్జ్ నిర్మాణ పనులు కూడా త్వరితగతిన జరుగుతున్నాయి సందేహం ఉంటే మీరు అక్కడికి వెళ్లి పరిశీలించవచ్చు. అతి త్వరలోనే రవాణా సౌకర్యం ప్రజలకు అందుబాటులో వస్తుంది. గత 20 సంవత్సరాలలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేని ఎల్లారెడ్డి నియోజక వర్గం మన గౌరవ శాసనసభ్యులు మదన్ మోహన్ అన్న గారి నాయకత్వంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు , బీటీ రోడ్లు వంటి కార్యక్రమాలతో అభివృద్ధి పథంలో ముందుకు పోతుంది

# జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ సాంస్కృతి మరియు పండుగ వాతావరణం వెల్లి విరిసేలా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా బతుకమ్మ పండుగ నిర్వహించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో ముస్తాబు చేయాలని, జిల్లాలో బతుకమ్మ హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రాంతాలు మరియు బతుకమ్మను నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, మైకులను ఏర్పాటు చేయాలని, పరిసరాలను శుభ్రపరచాలని, నిమజ్జనం ప్రాంతంలో గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం మేళాలను నిర్వహించాలని, కలెక్టరేట్ లో సద్దుల బతుకమ్మ వరకు ప్రతీ రోజు ఒక డిపార్ట్మెంట్ బతుకమ్మ పండుగను నిర్వహించాలని, 30వ తారీకు సద్దుల బతుకమ్మ రోజు కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగులచే పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ నిర్వహించాలని ఆదేశించారు. బతుకమ్మ పండుగ ఉత్సవాలకు జిల్లా నోడల్ అధికారిగా డిఆర్డిఓ అన్ని పనులు సక్రమంగా జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని డిఆర్డిఓ సురేందర్ ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మాడుగుల నుండి కోటపాడుకు బస్సు సౌకర్యం కల్పించాలి మాజీ ఎంపీపీ పాత్రిన

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



మోడల్ నియోజకవర్గ కేంద్రం నుండి చీడికాడ దేవరపల్లి మీదుగా కే కోటపాడుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ ఎంపీపీ టిడిపి సీనియర్ నేత పాత్రిన సింహాసనం నాయుడు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ నియోజకవర్గంలోని మహిళలకు ఉపయోగపడడం లేదన్నారు. నియోజకవర్గంలోని మహిళలు చోడవరం వెళ్లి ఉచిత బస్సుల సద్వినియోగ పరుచుకుంటున్నారని అదే ఈ ప్రాంతంలో మాడగల నుండి కోటపాడు మీదుగా విశాఖకు బస్సు కల్పిస్తే ఈ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగ పర్చుకోగలరన్నారు. చోడవరం నుండి విజయనగరంకు కూడా బస్సు సౌకర్యం కల్పిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నియోజకవర్గ కేంద్రమైన మాడుగులకు వెళ్లాలంటే నియోజకవర్గం లోని మిగిలిన మూడు మండలాల ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని మాడుగుల ఎమ్మెల్యే స్పందించి బస్సు కొరియర్ కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

# బాలికల ఆత్మ రక్షణ విద్యలో ఉచిత శిక్షణ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీ క్రీడా భారతి ఆధ్వర్యంలో దసరా సెలవులు సందర్భంగా బాలికల ఆత్మరక్షణ విద్యలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఎన్ ఐ ఎస్ కోచ్ పుల్లేటి గణేష్ తెలియజేశారు.ఆసక్తి ఉన్నవారు గణేష్ అకాడమీ ని సంప్రదించవలసిందిగా తెలియజేశారు. శిక్షణ తరగతుల సమయం ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు సాయంత్రం నాలుగున్నర నుండి 6 గంటల వరకు.నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




# దసరా శరన్నవరాత్రులలో నిత్యాన్నదానం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని దామునాపల్లి గ్రామంలో శ్రీ పరదేశమ్మ తల్లి దేవాలయం వద్ద దసరా శరన్నవరాత్రులు పది రోజులు నిత్య అన్నదానం ను సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. శ్రీ పరదేశమ్మ దేవాలయంలో శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. వేకువ జామునే కలశ స్థాపన, దుర్గామాత విగ్రహ ప్రతిష్ట శ్రీ సూక్త విధానాల్లో పంచామృత హరిద్ర, కుంకుమ అభిషేకాలతో జరిపించినట్లు ఆలయ అర్చకులు పారుపూడి వెంకట సత్యనారాయణ మూర్తి తెలిపారు. గ్రామంలోని భవాని దీక్షపరులే కాక ఇతరులకు కూడా అమ్మవారు అన్నప్రసాదాన్ని సంతృప్తిగా స్వీకరించినట్లు ఉత్సవ కమిటీ తెలియజేశారు. మైచర్లపాలెంలో గ్రామ దేవత శ్రీ కనకదుర్గ అమ్మవారు సన్నిధిలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల సందర్భంగా నిత్య అన్నదానం ను మాజీ సర్పంచ్ బూరె కనక నరసింహం (బుజ్జిబాబు) ప్రారంభించారు. వేకువజామునే అమ్మవారు కలశ స్థాపన దుర్గామాత విగ్రహ ప్రతిష్ట జరిపించి భక్తులచే సామూహికంగా పసుపు కుంకుమ అభిషేకములు నిర్వహించారు.



# వరి సాగులో సమగ్ర పద్ధతులు తప్పనిసరి







## అనవసరంగా పురుగుమందులు వాడొద్దు

## వ్యవసాయ పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ భవాని

**అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రస్తుతం వరి మళ్ళులో ఆకుముడత పురుగు ఆశించిందని, కొన్ని పొలాల్లో పొటాషియం లోపం గమనించామని అనకాపల్లి ప్రాంతం వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. బి. భవాని అన్నారు.సోమవారం కొండకర్ల, తిమ్మరాజుపేట, హరిపాలెం, జగ్గన్నపేట గ్రామాలలో, శాస్త్రవేత్తల బృందం, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పర్యటించారు. బీసీటీ-కృషి విజ్ఞాన కేంద్రం సస్యసేద్య శాస్త్రవేత్త డా. వాన ప్రసాదరావు, వ్యవసాయ అధికారి శంకర గోవింద్ లతో కూడిన బృందం ప్రస్తుత వరి పంటలను పరిశీలించారు.ముదురు ఆకులు అంచుల నుంచి పసుపు రంగుకు మారడం ద్వారా పొటాషియంలోపం గమనించామని, సవరణకు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అలాగే 10 కిలోల యూరియా ఎకరాకు చల్లాలని సూచించారు.

ఆకు ముడత పురుగు ఆశించిన చోట ఆకుల మధ్యలో పురుగు ఉండి ఆకుపచ్చని పదార్థాన్ని గోకితిని వేయడం వలన ఆకులు తెల్లగా మారిపోతున్నాయని వివరించారు. నియంత్రణకు క్లోరోపైరిఫాస్ 2.5 మీ. లీ , ప్రొఫెనోఫోస్ 2 మీ. లీ లేదా ఎసిఫేట్ 1.5 గ్రా.మందును లీటర్ నీటిలకి కలిపి పొలంలో నీటిని తీసివేసి బాగా తడిచేలా పిచికారి చేసుకోవడం ద్వారా నియంత్రించవచ్చునని తెలిపారు. అక్కడక్కడ పాము పొడ తెగులు గమనించడం జరిగిందనీ. దీని నివారణకు హెక్సా కొనజోల్ 2 మీ లీ. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు.మోతాదుకు మించి ఎరువులను వాడడం ద్వారా చీడపీడల ఉధృతి పెరిగే అవకాశం ఉందని, అలాగే నియంత్రించటం కూడా కష్టమవుతుందని, కాబట్టి నిర్దేశించిన మోతాదులో మాత్రమే ఎరువులు వాడాలని రైతులకు వివరించారు.క్షేత్ర సందర్శనలో అభ్యుదయ రైతులు, శరగడం పరశురాం పాల్గొన్నారు.

# బి.సింగవరంలో 'దుర్గమ్మ' ప్రతిష్ఠ!

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం బి.సింగవరంలో సోమవారం అమ్మల గన్న ఆమ్మ శ్రీ దుర్గమ్మ అమ్మ వారి ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామ పండితులు.సుబ్రమణ్యం శాస్త్రి వేదమంత్రోశ్చారణ నడుమ ఈ మహత్తర ఘట్టం ఘనంగా ముగిసింది.దీనికి ముందు తెల్లవారుజామునే భక్తులు స్థానిక సంతోషిమాత ఆలయంలో అమ్మవారి మాలలు ధరించారు.అప్పలరాజుపురానికి చెందిన భక్తుడు.కొత్తూరు శేషు అమ్మ ఉత్సవ విగ్రహాన్ని బహుకరించారు.బి.సింగవరానికి చెందిన మరో భవాని భక్తుడు దాడి సాయి లడ్డు ప్రసాదాన్ని వితరణ గా ఇవ్వడానికి ముందుకొచ్చారు.దసరా ఉత్సవం తొలి రోజు అమ్మ వారు బాల త్రిపుర సుందరి రూపం లో భక్తులకు దర్శనమిచ్చారు.జై భవాని శరణుఘోషతో దుర్గమ్మ ప్రాంగణం మారుమ్రోగింది.స్థానిక భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఈ ప్రతిష్ఠ ఉత్సవాన్ని ఆసక్తి గా తిలకించారు.ఇక్కడ ఈ ఉత్సవాలు పదకొండు రోజులు పాటు దసరా వరకు కొనసాగనున్నాయి.

# 60 గిరిజన గ్రామాలను ఏజెన్సీలో చేర్చేందుకు ప్రణాళిక అసెంబ్లీలో చర్చించిన బండారు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



సోమవారం అసెంబ్లీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ 4వ సమావేశంలో మాడుగుల నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతాలను హేతు బద్దీకరించే ఉద్దేశంతో షెడ్యూల్ తెగ ఎస్టీ జనాభా ఎక్కువగా ఉన్న 50 శాతం కంటే ఎక్కువ నాన్ షెడ్యూల్ ప్రాంతాల నుండి 496 రెవెన్యూ గ్రామాలను చేర్చడానికి సంబంధిత ఐటిడిఏ ల ప్రాజెక్టు అధికారులు, జిల్లా కలెక్టర్ నుండి ప్రతిపాదనను పొందిన తరువాత ఏకీకృత ప్రతిపాదన తయారు చేయడమైనది. ఈ ప్రతిపాదన ప్రస్తుత పరిశీలనలో ఉంది. షెడ్యూల్ ప్రాంతాల్లో చేర్చడానికి ప్రతిపాదించబడిన గ్రామాలకు సంబంధించిన మరింత డేటాను సేకరించడం అవుతున్నది. ఇదిలా ఉండగా అనకాపల్లి జిల్లా షెడ్యూల్డ్ ప్రాంతంలోని అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం లోని నాన్ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న చీడి కాడ, దేవరాపల్లి మాడుగుల, కోటపాడు నాలుగు మండలాల్లోని 9 గ్రామపంచాయతీ లో 60 కు గ్రామాలను కలపాలని కోరడమైనది. తదుగుణంగా దీనిని ప్రాసెస్ చేయడానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ నుండి ప్రతిపాదనలు కోరడమైనది సంబంధిత ఉత్తర ప్రత్యుత్తరాలను శాసన సభ్యులు బండారు సత్య నారాయణ మూర్తి కి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలియజేసారు.

# జీతాలు చెల్లించాలని పారిశుధ్య కార్మికులు నిరసన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదనే చందంగా కొవ్వూరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి నెలకొంది. రాష్ట్రమంత మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఒకటి రెండు తేదీలలో జీతాల చెల్లింపులు జరిగినప్పటికీ కొవ్వూరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు నేటికీ చెల్లింపులు చేయకపోవడంతో సోమవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు రోడ్ ఎక్కారు. విధులను బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సంఘం నాయకులు రవీంద్ర మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఒక నెల జీతాలు చెల్లించకపోతే రోడ్డుమీద పడవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఇంటి అద్దెలు, పిల్లల స్కూలు ఫీజులు, ఫైనాన్స్ లు, కరెంట్ బిల్లులు, ఇలా ఎన్నో ఆర్థిక ఒత్తిడిలకు గురవలసిన పరిస్థితి నెలకొందన్నారు. గత నెల ఒకటో తేదీన చెల్లించవలసిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల జీతాలు ఇప్పటికీ చెల్లించకపోవడంతో దుర్భరమైన పరిస్థితిని అనుభవించాల్సి వస్తుందని రాష్ట్రమంతటా పారిశుద్ధ్య కార్మికులకు ఒకటి రెండు తేదీలలో జీతాలు చెల్లించినప్పటికీ కొవ్వూరు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లింపులో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. తక్షణమే జీతాలు చెల్లింపు చేయాలని పారిశుద్ధ్య కార్మికుల జీవితాలను రోడ్డున పడకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సమ్మెకు సన్నద్ధం అయిన ప్రభుత్వ వైద్యులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

సమస్యల సాధన కోసం ప్రభుత్వ వైద్యులు సమ్మెకు సన్నద్ధం అవుతున్నారు తాళ్లపూడి ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ ఏపీ పీ హెచ్సిడిఎ తరపున సోమవారం తూర్పుగోదావరి జిల్లా పి హెచ్ సి డాక్టర్ల సంఘం అధ్యక్షురాలు మౌలిక ఆధ్వర్యంలో తాళ్లపూడి మండల పి హెచ్ సి డాక్టర్లు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి కి సమ్మె పై డిమాండ్ కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సి డాక్టర్లు మాట్లాడుతూ ఇన్-సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధరించడం. టైమ్-బౌండ్ ప్రమోషన్లు అమలు చేయడం. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి బేసిక్ పే 50% ట్రైబల్ అలవెన్స్ మంజూరు.నోషనల్ ఇన్క్రిమెంట్స్ మంజూరు.

చంద్రన్న సంచార చికిత్స ప్రోగ్రామ్ కింద వైద్యులకు ?5000 అలవెన్స్.నేటివిటీ %ఊ% అర్బన్ ఎలిజిబిలిటీ సమస్యల పరిష్కారం.అదనంగా, తక్షణమే పరిష్కరించాల్సిన సమస్యలు:పి హెచ్ సి వైద్యులకు ఖచ్చితమైన పని గంటలు, స్థిరమైన వారాంతపు సెలవు ఇవ్వాలి.వైద్యుల జాబ్ చార్ట్ ఇవ్వాలి విషపూరితమైన పని వాతావరణాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి.అనధికారిక వ్యక్తులు (ఉదా: నాన్ మెడికల్, శాఖ కు సంబంధం లేనివారు) పి హెచ్ సి లను విచ్చలవిడిగా ఇన్స్పెక్ట్ చేయకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి.తగినంత స్టాఫ్ నర్సులు లేకపోయినా పీహెచ్ సి లను మేము నడిపిస్తున్న కఠిన పరిస్థితులను ప్రభుత్వం గమనించాలి.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లు ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఇంతవరకు పరిష్కారం కాలేదు. దీంతో నిరసనకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఈ నిరసన ప్రజలపై కాదు, ప్రభుత్వ నిర్లక్ష్యం పై మాత్రమే అని గమనించాలనీ. కరోనా వంటి అత్యవసర పరిస్థితుల్లో మేము ప్రజాసేవలో వెనుకడుగు వేయలేదు. అయినప్పటికీ, మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మరుగునపరుస్తూనే ఉంది. మరో మార్గం లేక సమ్మె ద్వారానే మా గళం వినిపించడం జరుగుతుందన్నారు. తక్షణమే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించకపోతే, ఈ గురువారం సమ్మె కార్యాచరణ ప్రకటించి నిరవధిక సమ్మె కు దిగుతాం అని తెలిపారు. వైద్య సేవల్లో అంతరాయం కలగడంపై పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అవుతుందన్నారు.



# అర్జీదారులు సంతృప్తి చెందేల పరిష్కరించాలి

## మీ కోసం పి జి ఆర్ ఎస్" వేదికలో 9 అర్జీలు ఆర్డీవో రాణి సుస్మిత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

మీకోసం లో నమోదు అయిన అర్జీ లని నిర్దేశ గడువు లోగా అర్జీదారుల సమస్యలు సంతృప్తి చెందేలా పరిష్కరించాలనీ కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత తెలియ చేశారు.సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను డివిజన్ పరిధిలోని అధికారులతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ రాణి సుస్మిత మాట్లాడుతూ, మీకోసం పి జి ఆర్ ఎస్ ద్వారా 9 అర్జీలు వచ్చాయని ,ప్రజలకు అత్యంత చేరువగా సుపరిపాలన అందించడానికి వివిధ స్థాయిలలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అర్జీల పరిష్కారంలో ఏదైనా జాప్యం అయితే సంబంధిత జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించి, క్షేత్రస్థాయిలో సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలు చూపి, అర్జీలు మరలా ఫిర్యాదు చెయ్యకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లేకుండా చూడాలన్నారు.

**మీకోసం వచ్చిన కొన్ని అర్జీలు:**

కొవ్వూరు పట్టణానికి చెందిన బొంత గంగారత్నం, వితంతు పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. కొవ్వూరు మండలం పసివేదల గ్రామానికి చెందిన దాసరి ప్రభాకర్, ఇంటి పక్కన ఉన్న మోహన్ అనే వ్యక్తి సౌండ్ బాక్స్ లో శబ్ద కాలుష్యాన్ని



కలిగిస్తున్నారని, సౌండ్ బాక్స్‌లను అర్జీ సమర్పించారు. భూసమస్యలు, రీ సర్వే తదితర అంశాలపై అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.